
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 3, సెప్టెంబర్ 2024 16 పేజీలు



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



- నేతల అండ.. అధికారుల ధీమాతో మమ్మల్ని ఏం చేయలేరన్న ధోరణిలో క్రషర్ యజమానులు
- క్రషర్ మిల్లులతో కోట్లు దండుకుంటున్న దళారులు
- తీసేది కొండంత.. కట్టేది పిడికెంత
- వరుస కథనలతో ఉలిక్కిపడుతున్న అధికార యంత్రాంగం
- అక్రమ క్వారీలపై నియంత్రణ కళ్లెం ఇప్పట్లో పడేనా

# ప్రభుత్వ ఖనిజ సంపదకు చిల్లులు





*ప్రభాతవార్త బొమ్మలరామారం:*

రాష్ట్ర ప్రభుత్వ ఖనిజ సంపదకు చిల్లులు కొడుతూ మూడు పువ్వులు ఆరుకాయలుగా క్రషర్ యజమానులు కోట్లు దండుకుంటున్నారు. సిండికేట్‌గా ఏర్పడి ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెడుతున్నారని, వార్త దినపత్రికలో వరుస కథనలతో అనేక అక్రమాలను వెలుగులోకి తెస్తున్న సంబంధించిన అధికారులు మొద్దు నిద్రలో నుంచి మేలుకొనడం లేదు.

2 లో..

- పూల పండుగ వేడుకలు షురూ
- ఎంగిలి పువ్వుతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగింపు
- కళకళలాడిన వీదులు

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

# పూలవనాన్ని తలపించిన బతుకమ్మలు

రంగు రంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చిన మహిళలు

2 లో..







# అభివృద్ధిలో భాగస్వాములు కండి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్**

2లో...

*మిర్యాలగూడ, అక్టోబర్ 2 ప్రభాతవార్త*

మీరిచ్చిన ఈ అవకాశాన్ని అధికారంగా భావించకుండా మీ సేవకుడిగా పనిచేస్తానని, మిర్యాలగూడ నియోజకవర్గసమగ్రాభివృద్ధికి నేను నిర్థేశించుకున్న లక్ష్యసాధనలో నాకు సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు.




## బాపుజి ఆశయాలను నిజం చేసేవిధంగా

# కలిసి పనిచేద్దాం..!

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

గ్రామ స్వరాజ్యానికై కలలుగన్న పూజ్య బాపూజీ ఆశలు, ఆశయాలను నిజం చేసే విధంగా కలిసి పనిచేద్దామని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకోని బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



2లో...

## ప్రభుత్వ ఖనిజ సంపదకు చిల్లులు

ప్రభాతవార్త బొమ్మలరామారం:

**మొదటి పేజీ తరువాయి:** బొమ్మలరామారం మండలంలో 30పైగా క్రషర్లు, 50 పైగా క్వారీలు ఉన్నాయి. నిత్యం 100ల కొద్దీ టన్నుల ఖనిజ సంపద తరలి పోతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కోట్లు దండుకుంటున్నారు. నిత్యం క్వారీలపై మెటల్ కాటింగ్ బాంబుల మోతతో దీపావళి పండుగాను గుర్తు చేస్తున్నాయి. ఇంత విలువైన సంపద పోతున్న రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి కొంత కట్టి పబ్బం గడుపుతున్నారు. ప్రభుత్వానికి కట్టే రాయల్టీలో గ్రామపంచాయతీ రావాలిసిన వాటా కూడా తక్కువే అంటే ఎంత తక్కువ రాయల్టీ కడుతున్నారో ఇక్కడే తెలుస్తుంది. ఇంత సంపద పోతున్న గ్రామ పంచాయతీలో నిధులు జమ కాకపోవడం విడ్డురం. గ్రామపంచాయతీలో ఉన్న క్రషర్ల నిర్వహకులు గ్రామంలో చిన్న చిన్న దానాలు చేసి గొప్పగా చెప్పుకొని తమతప్పుల్ని దాచిపెట్టుకుంటున్నారు. అదే గ్రామంలో కొందరు లీడర్ క్రషర్ల వైపు చూడకుండా చేస్తున్నారు. అటు అధికార యంత్రాగం, ఇటు నాయకుల అండదండలతో క్రషర్ మిల్లుల యజమానులు చెల రేగిపోతున్నారు. అధికారుల మామూళ్ల మత్తులో ఉండి అటు వైపు చూడడం లేదు. క్వారీలపై లీజ్ మళ్ళీ రెన్యువల్ చేస్తే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేసి రెన్యూవల్ చేయాలి. కానీ ఏక్కడ ఇప్పటి వరకు సభ నిర్వహించిన సంఘటనలే లేవు. ఇలా అధికారుల, నాయకుల అండ దండలతో చెలరేగిపోతున్నారు. ప్రజా సంఘాల నాయకులు నిత్యం పోరాటం, ఫిర్యాదులు చేస్తున్న కాగితాలు చెత్త బుట్టలకే పరిమితం అవుతున్నాయి. వరుస కథనలతో వార్తలు వస్తున్న బొమ్మలరామారం మండలవైపు మైనింగ్ అధికారులు కన్నెత్తి చూడడంలేదు. అక్రమ క్రషర్‌లపై నియాత్రణ లేక పోతే బొమ్మలరామరంలో ఉండే ఖనిజ సంపద లేకుండా పోతుంది. హైదరాబాద్‌కు దగ్గరలో ఉన్న అభివృద్ధికి ఆమడదూరంలో ఈ మండలం ఉంది. హైదరాబాద్ దగ్గరగా ఈ మండలం ఉండటం క్రషర్ యజమానులకు కాసుల పంట పడుతుంది. ఇప్పటికైనా అధికారులు రెన్యూవల్ చేసే ముందు గ్రామ సభ నిర్వహించి రెన్యూవల్ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ సయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సత్యాగ్రహం అహింస ద్వారా దేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చి ప్రజల్లో ఆనందాన్ని నింపిన



అహింసావాది మహాత్మా గాంధీ ఆయన సేవలు జీవితంలో ప్రతి ఒక్కరూ మర్చిపోలేనివని పలువురు వక్తలు కొనియాడారు. పోతాయి గడ్డ మార్కెట్ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పలువురు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహా రెడ్డి, కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్లపల్లి వెంకటయ్య, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమయ్య, బసు శ్రీను, సోమ వెంకన్న, బీజేపీ ఆధ్వర్యంలో గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, అఖిలపక్షం ఆధ్వర్యంలో అవిశెట్టి అవిలిమల్లు భయ్యనిరాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు బుక్క శేఖర్, అనంతుల అశోక్, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## అభివృద్ధిలో భాగస్వాములు కండి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి:** బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్అధ్యక్షులు శంకర్‌నాయక్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, పరిశోధన సేవా సంస్థల కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కలిసి మహాత్మాగాంధీవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రారంభించిన స్వచ్ఛతనంపచ్చదనం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణ సమగ్రాభివృద్ధి, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన నేనునా మిర్యాలగూడ స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమాల్ని విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకుభూమిలో సులువుగా కరిగిపోయి పర్యావరణానికి ఎలాంటి హాని కలగని కంపోస్టబుల్ కవర్స్‌ని వినియోగించాలన్నారు. సత్యాగ్రహ మార్గంలోఅహింసే ఆయుధంగా ప్రజాసంకల్పబలంతో సాధించుకున్న స్వాతంత్ర ఫలాలను అందరూ అందుకున్నప్పుడే గాంధీజీకి ఘనమైన నివాళి అన్నారు.అనంతరం స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో ఐటో యూనియన్ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలను అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూప్రభుత్వ విద్యా-వైద్యం అందరికి అందేలా కృషి చేస్తానన్నారు. పర్యా వరణ పరిరక్షణకు చెట్లను నాటడం, పచ్చదనం పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టణంలోనిఅన్ని కాలనీలు, వార్డుల్లో ప్లాస్టిక్ చెత్త రహితపట్టణంగా తీర్చిదిద్దేందుకు అందర్యూ స్వచ్ఛందంగా సహకరించాలన్నారు. ప్రజా భాగస్వామ్యంతో కుల,మత ప్రాంతీయవిబేధాలకు, రాజకీయలకతీతంగా చేపట్టే ఏ కార్యక్రమమైనా విజయవంతమవుతుందని, దాని కోసం ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వవిద్యా సంస్థలు, వైద్యశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంచి సమాజ నిర్మాణం కొరకు తాను చేపడుతున్న ఈ కార్యక్రమాన్నిఐక్యమత్యంతో మీరందిస్తున్న సహకారాన్ని మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కర్నాటి రమేష్, బోవెల్లి వెంకటరమణచౌదరి, మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, సిఐలు కోట కరుణాకర్, నాగార్జున, వీరబాబు, ఎస్‌ఐలు సుధీర్‌కుమార్, పిల్లి లోకేష్,కృష్ణయ్య, బండి మోహన్‌బాబుయాదవ్, కౌన్సిలర్లు శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, 25వ వార్డు ఇంచార్జి గోదాలజానకిరామ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, తమ్ముడబోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, సారెడ్డి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు సబ్ కలెక్టర్‌కార్యాలయంలో సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ సిబ్బందితో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోతహశీల్దార్ హరిబాబు, ఆర్ఐలు హాజీ, రామకృష్ణ, సత్యనారాయణ, సీనియర్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

మోత్కూర్ ప్రభాతవార్త:

ఎంగిలిపూల బతుకమ్మ మున్సిపాలిటీ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, పోతాయి గడ్డకు వెంకటేశ్వర కాలనీ వద్ద ఎంగిలిపూల బతుకమ్మ జాతుల వారు మహిళలు ఘనంగా బతుకమ్మ ఆట ఆడారు. ఆటపాటలతో అక్కాచెల్లెళ్లందరూ అమ్మవారి ఇంటికి వచ్చి కోలాటం ఆటలతో ఘనంగా బతుకమ్మలు ఆడారు. తంగేడు పూలు, ముత్యాలపువ్వు, గునుగు పువ్వు, టేకు పువ్వు, బంతి పువ్వులు, చామంతి పూలతో వివిధ రకాల పూలతో వివిధ రంగులతో ఎంతో అలంకారప్రాయంగా తీర్చుకున్న బతుకమ్మలను అందరి మహిళల్లో ఒక చోట చేర్చి బతుకమ్మలు పేర్చి బతుకమ్మను ఒకచోట ఉంచి వాటి చుట్టూ మహిళలు కలియ తిరుగుతూ చప్పట్లతో పాటలు పాడుతూ కన్నుల పండుగగా బతుకమ్మ పండుగ మహిళలు జరుపుకున్నారు.



## బాపూజీ ఆశలు, ఆశయాలను నిజం చేసే విధంగా కలిసి పనిచేద్దాం

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి:** ఆంగ్లేయుల పాలన నుండి అహింసాహిత మార్గంలో సత్యాగ్రహం ద్వారా దేశానికి స్వాతంత్రాన్ని తీసుకవచ్చి ప్రపంచ వ్యాప్తంగా సత్యాగ్రహం ప్రాముఖ్యతను చాటి చెప్పిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని కలెక్టర్ అన్నారు. గ్రామ స్వరాజ్యానికై ఆయన కన్న కలలు నిజం చేసేందుకు జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఒక కుటుంబ డిజిటల్ కార్డును ఇవ్వాలన్న ఉద్దేశంతో పైలెట్ పద్ధతిన చేపట్టిన కార్యక్రమం గురువారం నుండి నల్గొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక మున్సిపాలిటీ, ఒక గ్రామపంచాయతీలో పైలెట్ పద్ధతిలో సర్వే నిర్వహించనున్నామని తెలిపారు. ఇందుకు గాను సర్వే బృందాలు ఎంపిక చేసిన గ్రామాలు, మున్సిపాలిటీలలో పర్యటించనున్నాయని ప్రజలు వారి వారి ఆధార్ కార్డుతో సహా అందుబాటులో ఉండి వారి కుటుంబ వివరాలు తెలియజేయాలని కోరారు. ప్రస్తుతం ఆధార్ కార్డు వ్యక్తిగతంగా మాత్రమే ఉపయోగపడుతుందని ఆధార్ కార్డు లాగే కుటుంబ మొత్తానికి కుటుంబ డిజిటల్ కార్డు ఉపయోగపడాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు, కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పూల పండుగ వేడుకలు షురూ

ప్రభాతవార్త, సూర్యాపేట :

పూల పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి ఏ వీధి చూసిన మహిళల నృత్యాలు, పాటలు, రకరకాల రంగు రంగుల పూలతో పేర్చిన నిలువెత్తు బతుకమ్మలతో కలకలలాడాయి. చప్పట్లు పాటలతో వీధులన్నీ మారుమోగాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రభుత్వము దసరా సెలవులు ప్రకటించడంతో బాలికలు, యువతులు కూడా బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సంవత్స రం వర్షాలు బాగా కొరవడంతో పూలకు కొరత లేకుండా పోయింది. దీంతో మహిళలు నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ప్రధాన కూడళ్లలో ఒక చోట ఏర్పాటు చేసి మహిళలు చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ సంబరాలను జరుపుకున్నారు. కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట తుంగతుర్తి, నకిరేకల్, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మునుగోడు తదితర నియోజకవర్గాలలో బతుకమ్మ వేడుకలుఘనంగా జరిగాయి. తెలంగాణ పండుగ కావడంతో ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలది. రకరకాల పూలను తీసుకొచ్చి బతుకమ్మగా పేర్చి పూజలు చేసే సంప్రదాయం తెలంగాణ ప్రజలకు సొంతం. ప్రతి ఒక్కరూ కష్టాలను మరిచేలా చేసే అరుదైన వేడుక బతుకమ్మ. పూల పండుగగా పేర్కొంటారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ సాగే పాటలు మారు మోగుతాయి. రాష్ట్రంలో జరుపుకునే పండుగలలో బతుకమ్మ అత్యంత విశిష్టమైనది. ఎన్ని కష్టాలు వచ్చినా ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలి. నిండు నూరేళ్ల బతుకును పండుగల తీర్చి దిద్దుకోవాలంటూ బతుకమ్మ తెలుపుతుంది. ఏడు రకాల వరకు పూలను వాడి బతుకమ్మలను పేరుస్తారు. తంగేడు పూలు మొదటి వరసులో పేర్చుతారు పసుపుతో గౌరమ్మను చేసి చిక్కుడు ఆకుల్లో తమలపాకులో పెడతారు. మంగళహారతులను సమర్పిస్తారు. బుధవారం ఎంగిలి పువ్వుతో బతుకమ్మ పండుగ ప్రారంభం అవుతుంది. మొదటి రోజు ఒక్కలు, ఆకులు, పిండి, నైవేద్యంగా పెడతారు. రెండవ రోజు అటుకుల బతుకమ్మకు పప్పు, బతుకమ్మకు బెల్లం వేసి ఉడికించిన శనగపప్పు నైవేద్యంగా పెడతారు. నాలుగో రోజు నాన్న పెట్టిన బియ్యం బతుకమ్మ పాలలో నానబెట్టిన బియ్యం పిండిలో బెల్లం వేసి నైవేద్యంగా పెడతారు. ఐదవ రోజు అట్ల బతుకమ్మ దోశ నైవేద్యంగా పెడతారు. ఆరవ రోజు అలిగిన బతుకమ్మ కొన్ని చోట్ల బతుకమ్మను పేర్చరు. ఏడవ రోజు వేపకాయల బతుకమ్మకు పప్పు బెల్లం నైవేద్యంగా పెడతారు. ఎనిమిదో రోజు వెన్న ముద్దల బతుకమ్మకు నువ్వులు బెల్లం కలిపిన ముద్ద నైవేద్యంగా పెడతారు. 9వ రోజు సద్దుల బతుకమ్మకు పెరుగు అన్నం, కొబ్బరి పొడి, నువ్వుల పొడి ఐదురకాల సద్దులతో నైవేద్యం పెడతారు. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగిస్తారు. ప్రతిరోజు వేడుకలు పూర్తికాగానే చెరువుల్లో, కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. కులం మతం, ధనిక పేద భేదం లేని పండుగ బతుకమ్మ అంటూ మహిళల శ్రేయస్సును కోరడము ఈ వేడుక అంతరార్ధం. బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి పలు కథలు ఉన్నాయి. పూర్వము తెలంగాణ గ్రామాల్లో మహిళలు నవాబుల, భూస్వాముల చేతుల్లో నలిగిపోయేవారు తన జీవితం అలా కాకూడదని ఒక అమ్మాయి ఆత్మహత్యకు పాల్పడుతుంది. కొనఊపిరితో ఉన్న ఆమెను చుట్టూ ఉన్నవాళ్లు కలకాలం బతుకమ్మ అని దీవించారంట. ఆవిధంగా మహిళలపై సానుభూతితో బతకమ్మ ప్రారంభమైంది. ఈ పండుగ జరుపుకోవడానికి చారిత్రక సామాజిక కథలు ఎన్నో ఉన్నాయి. బతుకమ్మను బతుకు నిచ్చే అమ్మగా భావిస్తారు. బతుకమ్మ ప్రకృతికి చిహ్నం సాక్షాత్తు గౌరీదేవి తమ పుట్టింటికి తరలివచ్చినట్లుగా భావిస్తారు. 9వ రోజు సద్దుల బతుకమ్మను నిమజ్జనం చేయడంతో తిరిగి శివుడువద్దకు సాగనంపినట్లుగా భావిస్తారు. నీటిలో నిమజ్జనం చేయడంతో పూలల్లోని ఔషధ గుణాలతో నీరు సుభ్రపడి అనారోగ్యాలురావు అనేది నమ్మకం. సద్దుల బతుకమ్మను చెరువుల్లో వదిలి దీవించమని కోరుతారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పాటలు పాడుతూ కోలాటాలు వేస్తూ ఆనందోత్స వాలతో వేడకలు జరుపుకుంటారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బతుకమ్మ వేడుకలు అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

# ఘనంగా గాంధీ జయంతి









**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 2:**

అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గాందీ జయంతిని బుధవార ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సెంటర్‌లోని గాందీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, యడవల్లి నరేందం రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, జూపల్లి శ్రీనివాస్,పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్‌నాయక్, మెయినుద్దీనన, నెర్మటి వెంకట్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, పాంపాటి శ్రీనివాస్, గడ్డం రమణయ్య, చెరుపల్లి ముత్యాలు, గౌస్, చల్లా మట్టారెడ్డి, గోర్ల ఈదయ్య, బాబుద్దీన్, అన్వర్, శ్రీనివాస్, గోవర్ధన్,రాంరెడ్డి,అనంద్‌తదితరులు పాల్గొన్నారు.

### అర్యవైశ్య సంఘంన అధ్వర్యంలో:

హాలియాలోని గాందీ విగ్రహానికి అర్యవైశ్య సంఘ వాసవి క్లబ్ అధ్వర్యంలో పూలమాలలు మేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చిట్టిపోలు శ్రీనివాసులు, మంచుకొండ వెంకటేశ్వర్లు, తేలపోలు శేఖర్, కొండూరి వెంకటేశ్వర్లు, చీదళ్ల లింగయ్య, పాంపాటి శ్రీనివాసులు, బచ్చు సతీష్,చిత్తనూరి పవన్‌కుమార్, మిట్టపల్లి వాసులు,వీరమళ్ల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

### మండల వనరుల కేంద్రంలో :

అనుముల మండల విద్యాదికారి గుండా కృష్ణమూర్తి మండల వనరుల కేంద్రంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాంపాటి అరవింద్‌కుమార్, సీఅర్‌పీ గోవిందు, ప్రవీణ, స్రవంతి, భీమా తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ అధ్వర్యంలో:

తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మువ్వా అరుణ్‌కుమార్ గాందీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉడుతూరి నర్సిరెడ్డి, కర్నె రమణారెడ్డి, కొట్టే శ్రీను, దాసరి సైదులు, సబ్బు బలరాంరెడ్డి , మందా తిరుపతయ్య, కంచర్ల వెంకన్న, జిల్లేపల్లి ఉపేందర్, ముత్తారెడ్డి, దాసరి శ్రీను, సైదులు, వేముల రామస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాల్ కార్యాలయంలో:

హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, కమీషనర్ రామదుర్గారెడ్డి, పిల్లి అంజనేయులు, అన్నెపాక శ్రీనివాస్, గౌని రాజారమేష్‌యాదవ్, దేపావత్ ప్రసాద్‌నాయక్, తక్కళ్లపల్లి సైదులు, సమీనాసుల్తానా, అన్వర్, రషీద్, శ్రీదర్‌రెడ్డి, వసంత్‌కుమార్, రవికుమార్, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నాయుడుపాలెం గ్రామంలో:

అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో గాందీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాద్యాక్షులు మందా సైదులురావుగౌతమ్, వీర్రాజు, రావుల ఉపేందర్, కొండా సతీష్, మెగావత్ బాలాజీ, వెంకటేష్, బాలు, శ్రీకాంత్, ధారావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

### విషాదంలో కౌలు రైతు



**కట్టంగూర్,అక్టోబర్ 2,ప్రభాతవార్త** మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో బుధవారం సాయంత్రం పిడుగుపాటుకు రెండు ఆవులు అక్కడికక్కడే మృతిచెందాయి. దీంతో ఆ కౌలు రైతు కన్నీరు మున్నీరై విలపిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన సూరారపు గిరి అనే కౌలు రైతు పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసు_న్నాడు. బుధవారం సాయంత్రం కురిసిన భారీవర్షం,పిడుగుపాటుకు రెండు ఆవులు మృతిచెందాయి. దీంతో ఆ రైతు కుటుంబం కన్నీరు మున్నీరై విలపిస్తోంది. రెండు ఆవుల విలువ దాదాపు రూ.1.20లక్షలు ఉంటుందని గ్రామస్తులు అంటున్నారు. నిరుపేద కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టిటిడిపి రాష్ట్ర నాయకులు గద్దపాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మహాత్మాగాంధీజి జయంతి వేడుకలు





**చౌటుప్పల్, అక్టోబర్ 2 పభాతవార్త**

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డిలు గాందీజి, జవహార్ లాల్ శాస్త్రిల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, బొబ్బిళ్ల మురళి, బొడిగె బాలక్రిష్ణ, మహ్మద్ ఖయ్యూం, నల్ల నర్సింహా, ఆవుల యేసు, ఏజాస్, లింగస్వామి, గోపాల్, వెంకటేశం తదితరులున్నారు. అదే విధంగా సింగిల్‌విండో ఆధ్వర్యంలో సహకార సంఘంలో నిర్వహించిన గాంధీజి జయంతి వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి గాంధీజి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో మాజీ ఎంపిటిసి బూర్గు కృష్ణారెడ్డి, బి.రాంరెడ్డి, రాంలింగం, మల్లేశం, సిఇఓ రమేష్ తదితరులున్నారు. అదే విధంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీజి జయంతి వేడుకల్లో పర్నె శివారెడ్డి, బత్తిని గణేష్, బంగారు అంజి, అంతటి లోకేష్, చెరుకు లింగస్వామి, వెన్ను శివరాం, సరికొండ సంజు, వెంకటేశం తదితరులున్నారు.

# ప్రకృతి సమతుల్యతకు జీవసేంద్రీయ వ్యవసాయమే శరణ్యం

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 2:**




ప్రకృతి సమతుల్యతకు జీవసేంద్రీయ వ్యవసాయే శరణ్యం అని కె.ఎస్. బయోసైన్సెస్ తెలంగాణ ఇన్‌చార్జ్ వై.రామానుజ అన్నారు. బుధవారం అనుముల మండలం కట్టొరి అన్నారం గ్రామంలో కె.ఎన్. బయో సైన్సెస్, శ్రీసత్యం వర్మీ బయో అర్గానిక్స్ కన్సల్టెన్సీ అద్వర్యంలో క్షేత్ర స్థాఇ అర్గానిక్ రైతు సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా పత్తి, మిర్చి,. అయిల్ ఫామ్, బత్తాయి తోటల రైతులకు అర్గానిక్ జీవ సంబందింత ఎరువుల ప్రాముఖ్యతను సంపూర్ణంగా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అక్కనపల్లి కిరణ్, వంగూరి భానుప్రసాద్, రైతులు జూలకంటి మాదవరెడ్డి, కట్ట నారాయణరెడ్డి, గోదల శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మపాల లింగయ్య, గార్లపాటి ఉషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**బీబీనగర్, అక్టోబర్ 2 పభాతవార్త**



జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకల సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద గల గాంధీజి విగ్రహానికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో దేశాన్ని ఒక్క తాటిపైకి తీసుకరావడంలో గాంధీజి కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచు ఎండి.దస్తగిరి, టంటం రాఘవేందర్, సామల వేణు, కాసుల వెంకటేశం, పొద్దుటూరి సోమయ్య, గోరుకంటి నరేష్, బింగి చంద్రశేఖర్, మహేష్, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజి జయంతి వేడుకలు



**చౌటుప్పల్, అక్టోబర్ 2 పభాతవార్త** గాంధీ గ్లోబల్ ప్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ మండల శాఖ ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యా సంస్థల సహాకారంతో 155వ గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో గాంధీ గ్లోబల్ ప్యామిలీ మండల అధ్యక్షరాలు వెన్‌రెడ్డి సంధ్య రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవిబి.కృష్ణారావు, ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్య, పోలోజు శ్రీలత, వనం మమత, తూర్పునూరి భవాని, నిమ్మల అండాలు, పోలోజు నీరజ, గంజి విజయలక్ష్మీ, గుండు సుజాత, గుండు పావని, గొల్లపూరి ప్రమీల, సంగిశెట్టి చందన తదితరులున్నారు.

# ట్రినిటీ పాఠశాలలో ఘనంగా బతుమక్మ వేడుకలు

**చౌటుప్పల్, అక్టోబర్ 2 పభాతవార్త**

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు బుధవారం కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. తీరొక్క పువ్వులు తెచ్చి మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మలను ఆయా కూడలీలు, ఆలయాల వద్ద పెట్టుకుని రాత్రి పొద్దు పోయేంత వరకు ఉత్సవాలను నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు పాల్గొని ప్రారంభించగా వేడుకల్లో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, మహిళా సంఘాల ఆర్‌పిలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**-ఆర్యవైశ్య సంఘం అవోపా ఆధ్వర్యంలో వేడుకల నిర్వహణ**

*కోదాడ ప్రభాతవార్త:*

బ్రిటిష్ సామ్రాజ్య సంకెళ్ల నుండి భరతమాతకు విముక్తి కలిగించిన స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను వివిధ పార్టీలు స్వచ్ఛంద సంఘాలు ప్రభుత్వ ప్రవేటు సంస్థలలో బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జాతిపితకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**-ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో**

పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న గాంధీ విగ్రహానికి పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. జాతిపితను గుర్తు చేసుకుంటూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ వైశ్య కులానికి చెందిన వాడవడం మనకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, నాయకులు వంగవీటి రామారావు, పైడిమర్రి వెంకట్ నారాయణ, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి వెంకటేశ్వరరావు, చల్లా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లాల్ బహదుర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కోదాడ గాంధీగా పిలుచుకునే గుడిగుంట్ల అప్పయ్య విగ్రహానికి గాంధీ పార్కులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.



**-అవోపా ఆధ్వర్యంలో**

పట్టణానికి చెందిన అవోపా ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను వేడుకగా నిర్వహించు కున్నారు. మండల పరిషత్ కార్యాలయం లోని గాంధీజి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ మాట్లా డుతూ.. మహాత్మా గాంధీ వ్యక్తిత్వాన్ని నేటి యువత ప్రజలు ఆదర్శంగా తీసుకొని జీవన విధానాన్ని కొన సాగించాలన్నారు. గాంధీజి ఆశయా లను సాధించడమే గాంధీజికి అసలైన నివాళి అన్నారు. అనంతరం మహాత్మా గాంధీ సూచించిన చెడు వినవద్దు, చెడు చూఐడవద్దు చెడు, మాట్లాడవద్దు అనే విషయాలకు సంబంధించి అఓపా సభ్యులు నోటికి, కండ్లకు, చెవులకు గంతలు కట్టుకొని వినూత్న ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అవోపా నాయకులు చారుగుండ్ల రాజశేఖర్, అచ్యుత జనార్ధన్ స్వామి, శ్రీనివాసరావు, అనిల్ కుమార్, సీతారామరాజు, ఇమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ భరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

*నడిగూడెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:*

జాతిపిత మహాత్మా గాంధీ, జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో గల గాంధీజి విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం నాయకులు మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, పలు పార్టీలకు చెందిన నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అజయ్ కుమార్, ఏఎస్ఐ జగన్నాథపురం, ఎంఆర్సి భవనంలో మండల విద్యాశాఖ అధికారి ఉపేందర్ రావు గాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లా ుతూ.. గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అహింస మార్గంలో పోరాటం చేసి స్వాతంత్రాన్ని సంపాదించాలన్నారు. ఈ జయంతి వేడుకల్లో



ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎస్సై జి.అజయ్‌కుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోపాలరావు, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు వందనపు మోహన్ రావు, గజ్జి అప్పారావు, బోనగిరి ఉపేందర్, వందనపు కృష్ణయ్య పాల్గొన్నారు.

# సహజ పద్ధతిలో చిడ పీడల నివారణ

*నడిగూడెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:*



సహజ సిద్ధ పద్ధతులతో చీడ పీడలను నివారించవచ్చని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపయ్య తెలిపారు. బుధవారం చాకిరాలలో పలువురి రైతుల వరి పొలాలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వరిలో కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టు పురుగు, తాటాకు తెగులు, సుడి దోమ, అగ్గి తెగులు, పాము పొడ తెగులు ఆశించి నష్ట పరుస్తున్నాయన్నారు. కాబట్టి వీటి నివారణకు ఎలాంటి రసాయన మందులు వాడకుండా మనకు అందుబాటులో లభించే వేప ఆకు ద్రావణం, వేపాగింజల ద్రావణం, నీమస్త్రం, బ్రహ్మాస్త్రం, తూటికాడ కాషాయం, ఆవు మూత్రం, పేడ, ఇంగువ ద్రావణం, పుల్లటి మజ్జిగ ద్రావణం పిచికారీ చేసి సమర్థవంతంగా నివరించవచ్చాన్నారు. ప్రతి ఈ పద్ధతులను ఒక పెద్ద మడి లేదా ఒక అర ఎకరంలో పాటించి కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అల్వాల రమణయ్య, అరుణ, వేముల బుచ్చయ్య, మాతంగి స్వామిబాబు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

*మునగాల ప్రభాతవార్త:*




గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయంలో పద్మావతి మహిళ పార్క్‌లో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. తొలుత గాంధీ మహాత్మా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, వాసవి క్లబ్ ఇంటర్నేషణల్ డైరెక్టర్ వంగవేటి వెంకట గురుమూర్తి, ఆర్యవైశ్య పెద్దలు పెనుగొండ దుర్గాప్రసాద్, వాసా శ్రీనివాసరావు, చిల్లంచర్ల ప్రభాకర్, కందిబండ మంగేష్, నల్లపాటి నాగేశ్వరరావు, మండల వాసవి క్లబ్ కార్యదర్శి కందిబండ సంతోష్, కోశాధికారి అర్వపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

నడిగూడెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:



క్రీడలో మానసిక ఉల్లాసాన్ని, శరీర దేహ దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర పీసీసీ ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి, ఎస్ఐ జి.అజయ్‌కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తున్నందున యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందిస్తూ క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రీడా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. క్రీడాకారులు ప్రతిష్టలకు పోకుండా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుమతి దాతలు అట్టూరి నాగేందర్ రెడ్డి, పుట్టా రమేష్, బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దున్న శ్రీనివాస్, వేపూరి సుధీర్, బాణాల నాగరాజ్, కాసాని శివలింగం, గుండు లింగరాజ్, చిల్లం చర్ల సత్యనారాయణ, రేపాల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో..

*కోదాడ ప్రభాతవార్త:*



బుధవారం మహాలయ అమావాస్య నాడు బ్రతకమ్మ పండుడ ప్రారంభమవుతుంది. పట్టణంలోని కోదండ రామాలయంలో కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను వైభవోపేతంగా నిర్వహించారు. కోదండ రామాలయం పునర్నిర్మాణమై ప్రతిష్టా కార్యక్రమాలను పూర్తి చేసుకున్న సందర్భంలో జరుగుతున్న మొదటి వేడుక కావడంతో పట్టణంలోని 35 వార్డుల నుండి మహిళా భక్తులు బతుకమ్మలను దేవాలయ ప్రాంగణానికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తీసుకువచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు బ్రతుకమ్మ ఆడేందుకు మహిళలకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. రంగురంగుల పూలతో పెద్ద పెద్ద బతుకమ్మలను పేర్చుకొని మహిళలు దేవాలయ ఆవరణకు చేరుకొని గౌరమ్మను పూజించి బతుకమ్మ పండుగను ప్రారంభించుకున్నారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లతో కోలాటాలతో పండుగను సంబురంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, నాగు బండి రంగనాథ్, కమిటీ నిర్వహకులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, గరిడేడపల్లి లక్ష్మణరావు, మహంకాళి హుస్సేన్ రావు, రంగా కోటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబురాలు

– తీరొక్క పూలతో పూజలు
– బతుకమ్మ పాటలతో హోరెత్తిన గ్రామాలు
– ఉత్సాహంగా పాల్గొన్న యువతులు, మహిళలు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే బతుకమ్మ పండుగ సంబురాలను చిట్యాల మండల వ్యాప్తంగా మహిళలు, యువతులు ఆనందోత్సాహాలతో జరుపు కున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బుధవారం సాయంత్రం తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలు రంగురంగు పూలను సేకరించి అందంగా పేర్చి ఇళ్ళలో పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను గ్రామ ప్రధాన కూడళ్ళు, ఆలయాలు ఆవరణలో పలు గ్రామాల్లో వీధులలో ఒకచోట చేరి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ, జానపద డీజె పాటలతో లయబద్ధంగా ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాల



ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాలలో మాజి ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి నర్సింహగౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అరూరి శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి, పాల్గొని మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్య క్రమాలలో ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల శతకం ఏడుకోలల బాయి పుస్తకావిష్కరణ



**చిట్యాల రూరల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** ప్రముఖ సాహితివేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి రచించిన ఏడు కోలలబాయి పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో బుధవారం సృజన సాహితి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం సమీపంలోని వీధిలో మాజీ వార్డు సభ్యురాలు సిరిపంగి భాగ్య చేతుల మీదుగా ఎన్నికల శతకం ఏడు కోలలబాయి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనలాంటి సామాన్యురాలితో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డికి అంకితం చేసిన ఈ పుస్తకాన్ని ఆవిష్కరింపజేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సృజన సాహితీ అధ్యక్ష, కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, సాగర్ల సత్తయ్య మాట్లాడుతూ భారత ఎన్నికల వ్యవస్థలోని లొసుగులను, రాజకీయాలలో ప్రవేశించిన అవినీతిని, ప్రస్తుత రాజకీయాల తీరును, ప్రక్షాళన చేయాల్సిన ఆవశ్యకతను ఈ పుస్తకంలో రచయిత నరసింహారెడ్డి చాలా చక్కగా వివరించారని తెలిపారు. అనంతరం ఆ గ్రామంలోని నర్రా రాఘవరెడ్డి వారసులకు ఆపుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్రా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నర్రా సుఖేందర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కవులు, రచయితలు కాసుల ఆంజనేయులు, సిలివేరు నరసింహ, మోత్కూరు శ్రీనివాస్, నిమ్మల భీమార్జున్‌రెడ్డి, సాగర్ల నరేష్, జిట్ట నగేష్, శీల రాజయ్య, సిరిపంగి గోపాల్, మేడి హరికృష్ణ, బూరుగు గోపి, ప్రవీణ్‌రెడ్డి, మేడి కృష్ణయ్య, పొట్టబత్తుల రామకృష్ణ, మేడి వీరస్వామి, ఆనుముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో అమావాస్య పూజలు

*చిట్యాల రూరల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామశివారులోని శ్రీరామలింగేశ్వర స్వామి గుట్ట వద్ద బుధవారం అమావాస్యను పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకుడు రాగిచెడు జయంత్ కుమార్ శర్మ శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆగ్రామానికి చెందిన శ్రీరామ లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, మల్లికార్జున ట్రేడర్స్ యజమాని బండ లింగస్వామి, అలివేలు దంపతులు గుట్టపైన కాకతీయుల కాలం నాటి ప్రాచీన శివాలయంలో కొలువైన శివలింగానికి ప్రత్యేకంగా తయారు చేయిం చిన పంచలోహ నాగాభారాణాన్ని బహుకరించి, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామివారి ఆశీస్సులతో గ్రామప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అన్నెబోయిన రమేష్ రమాదేవి, అత్తెల్లి నర్సమ్మ, మిద్దెల విజయ్‌కుమార్, వడ్డేపల్లి రమేష్, రాధిక, అరిగెల జంగమ్మ, భక్తులు పాల్గొన్నారు.



## అమావాస్య సందర్భంగా భక్తులకు అన్నదానం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి నెల నిర్వహించే అమావాస్య జాతర సందర్భంగా సుదూర ప్రాంతాలనుండి భక్తులు స్వామి వారిని దర్శించుకోడానికి తరలి వస్తూ ఉంటారు.ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం యల్లారెడ్డిగూడెం గ్రామం ఆర్చి వద్ద ఉన్న శ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం కూడా ఏర్పాటు చేశారు. కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా ఆలయానికి వచ్చే వారందరికీ అన్నదానం చేపడుతున్నామని నిర్వాహకులు రంగ శేఖర్, మీలా సోమయ్య తెలిపారు.కార్యక్రమంలో సత్రం సిబ్బంది మరియు దాతలు పాల్గొన్నారు.



## మానవ సేవ మాధవ సేవ

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త*

మానవ సేవే మానవ సేవని తన జీవన పర్యంతం పాటించి బోధించిన గొప్ప నాయకుడు భారత సా వ్తతంత్ర్యోద్యమాన్ని ము ందుకు నడిపి స్వాతంత్ర్యాన్ని సాధించిన జాతిపిత మహాత్మాగాంధి అని ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.బుధవారం జాతిపిత జయంతి సందర్భం గా స్థానిక వాసవి భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని గాంధి మహాత్ముని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.కార ్యక్రమంలో వడ్డె భూపాల్ రెడ్డి, వడ్డెగోని నర్సింహ్మ,సిలివేరు గిరి, జెరిపోతుల భరత్, జాల సైదులు, ఇడుకుళ్ళ సంపత్, ఎస్.కె.సమ్మద్, శ్రీపతి గణేష్, చందు, మట్టిపల్లి రాజు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ జీవితం యువతకు ఆదర్శనీయం

ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్



**చిట్యాల రూరల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** ఆధునిక సమాజంలో మహాత్ముని జీవితమే ఒక పాఠ్యాంశమని, నేటి యువత చదువుతో పాటు ఆయన గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యమని ప్రిన్సిపాల్ బొడిగె విజయ్‌కుమార్ పేర్కొన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్‌లో పాఠశాలలో బుధవారం జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి ఆయన విద్యార్థులతో కలిసి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింసే ఆయుధమని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్మాగాంధీ ఆశయాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. దేశ స్వతంత్ర సంగ్రా మంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఏకతాటికైకి తీసుకొచ్చిన మహానీయుడు గాంధీజి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, విద్యార్థులు బోగ ఆనంది, కొండ విన్ని, మామిడి క్రితిక్ష, మెట్టు వర్షిత, కొండ అఖిల, రొండి మల్లికార్జున్ పాల్గొన్నారు.

## జయమ్మ సేవలు మరువలేనివి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*



సిపిఎం మండల కమిటి సభ్యురాలు, ఐద్వా మండల కమిటి అధ్యక్షురాలు పామనగుళ్ల జయమ్మ సేవలు మరువలేనివని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో బుధవారం జయమ్మ వర్థంతిని ఆపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించి మాట్లాడారు. సిపిఎం పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిందని గుర్తు చేశారు. అనంతరం పార్టీ జెండాను జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, పామనగుళ్ళ అచ్చాలు, జిల్లా కమిటి సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ, ఐద్వా మండల నాయకురాలు మేడి సుగుణమ్మ, మండల నాయకులు ఐతరాజు నర్సింహ, మెట్టు నర్సింహ, కత్తుల లింగస్వామి, మెట్టు పరమేష్, నకిరేకంటి రాములు, గ్రామశాఖ కార్యదర్శి పామనగుళ్ళ దశరథ వివిధ ప్రజా సంఘాల నాయకులు జనగాం అంజయ్య, కొమ్మనపల్లి గోపాలు తదితరులు పాల్గొన్నారు.

## "మనం" ద్వారా అన్నదానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త*



పది మందికి అన్నంపెట్టి వారి ఆకలిని తీర్చడానికి తమకు తోచిన ఆర్థిక సహాయం అందించడానికి ఎంతో మందికి మంచి వేదికగా "మనం" స్వచ్ఛంద సేవా సంస్థ నిలుస్తుంది.పట్టణ కేంద్రానికి చెందిన బండారు లక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఆయన కుమారులు కోడళ్ళు బుధారం " మనం" సంస్థ నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమంలో భాగంగా తమ వంతుగా 100 మం పేదలకు అన్నదాన కార్యక్రమానికి దాతలుగా నిలిచారు.కొద్ది పాటి వనరులు ఉన్నా దాంతో అందరికీ అన్నదానం చేయాలనుకునే వారు తమ సంస్థ ద్వారా తమ కోరికను తీర్చుకోవచ్చని నిర్వాహకులు ధైద నాగరాజు అన్నారు.కార్యక్రమానికి బండారు శ్రీనివాస్, బండారు రమేశ్ మరియు కుటుంబ సభ్యులు, మనం నిర్వాహకులు పాల్గొన్నారు.

# చండూరులో కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న మండపాలు



చండూరు,2అక్టోబర్,ప్రభాతవార్త: హిందూ మతంలో నవరాత్రులకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నది.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ వేడుకలను జరుపుకుంటారు. నవరాత్రుల్లో దుర్గామాతను 9రోజులపాటు తిమ్మిది ప్రత్యేక రూపాలలో అలంకరించి పూజిస్తారు. అనంతరం దశమిరోజున విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.ఈ నేపథ్యంలో అక్టబర్ 3వ తేదీనుంచి నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 12న ముగియనున్నాయి. ఇదిలా ఉండగా, హిందూ మతంలో దుర్గాదేవిని అత్యంత శక్తివవంతమైన దేవతగా పరిగణిస్తారు. ఈ దేవత దుష్ట శక్తులను నాశనంచేసి రాక్షసులను సంహరిస్తుంది. ప్రభువులను రక్షిస్తుంది.ఈ అమ్మవారికి 8 చేతులు ఉంటాయి.సింహంపై స్వారీ చేస్తుంది.అమ్మవారి అష్ట ఆయుధాలు కొన్ని శక్తులకు ప్రతీక.ఇవి మనకు జీవిత పాఠాలను గురించి తెలియజేస్తాయి.ఈ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.దుర్గాదేవి తన ఎడమ చేతిలో ఎగువ భాగంలో శంఖాన్ని పట్టుకొని ఉంటుంది. ఇది సంతోషానికి చిహ్నంగా పరిగణించ బడుతుంది. తన చేతిలోని శంఖం ధ్వనికి జీవకోటి రాశులలో చెడు లక్షణాలు ఉండే వారంతా భయపడతారు.దుర్గాదేవి వరుణుడి నుంచి ఈ శంఖాన్ని స్వీకరించింది.దుర్గాదేవి ఎడమవైపున రెండో చేతిలో విల్లు భాణంతో దర్శణమిస్తుంది.ఇవి శక్తి సామర్థ్యాలకకు ప్రతీక .రాక్షసులతో పోరాడే సమయంలో ఆ తల్లి ఈ ఆయుధాలను ఉపయోగించిందని పురాణాల ద్వారా తెలుస్తుంది,దుర్గాదేవి ఈ ఆయుధాన్ని ఆయు దేవుడినుంచి పొందినట్లు పెద్దలు చెబుతారు. దుర్గామాత ఎడమవైపున మూడో చేతిలో తామరపువ్వు పట్టుకుని దర్శనమిస్తుంద, ఈ పువ్వు త్యాగానికి చిహ్నం. అంటే మనం బాహ్య ప్రపంచంతో సంబంధంలేకుండా వాస్తవ ప్రపంచంలో జీవించాలి. బురదలో వికసించిన తా వ ం ర ప ు వ ్వ లా ,మనుషులందరూ కలిసి మెలిసి జీవించాలని, తమ గుణాలను పెంచుకోవాలని మోహం ,అత్యాసకు దూరంగా ఉండాలని చెబుతుంది.దుర్గామాత ఎడమ వైపు ఉండే నాలుగో చేతిలో త్రిశూలాన్ని కలిగి ఉంటుంది.ఇది ఆతల్లికి అత్యంత శక్తివంతమైన ఆయుధం. ఈ త్రిశూలంతోనే అమ్మవారు మహిషాసురున్ని మట్టుబెట్టింది. శివయ్య తన త్రిశూలాన్ని అమ్మ వారికి ఇచ్చాడు.దీన్ని ధైర్యానికి ప్రతీకగా భావిస్తారు. త్రిశూలంలో 3 భాగాలు సత్వ, తమో, రజో అనే 3 లక్షణాల గురించి బోధిస్తుంది. దుర్గాదేవికి కుడి వైపున రెండో చేతిలో ఖడ్గం ఉంటుంది.ఇది చెడు అజ్ఞానాన్ని నిర్మూలిస్తుంది. వినాయకుడు దుర్గాదేవికి బహుమతిగా ఇచ్చినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది.దుర్గామాత కుడివైపున మూడో చేతిలో గదను కలిగి ఉంటుంది.ఈ ఆయుధం యమధర్మరాజు ఇచ్చినట్లు చెబుతారు. ఈ ఆయుధాన్ని కలానందం అంటారు.ఇది బలం, విధేయత, ప్రేమ, భక్తికి ప్రతీకగా భావిస్తారు. దుర్గాదేవి కుడి చేతిలో చూపుడు వేలిపై సుదర్శన చక్రంతో దర్శనమిస్తుంది.శ్రీ కృష్ణుడు దుర్గామాతకు తనకు ఇష్టమైన ఆయుధాన్ని ఇచ్చేశాడు. ఎందుకంటే ఈ లోకమంతా ఆ తల్లే నియంత్రిస్తుందని అందరూ నమ్ముతారు. ఈ సుదర్శన చక్రం ధర్మానికి చిహ్న.ఇది జీవితంలో మన విధులను నిర్వర్తించే పాఠాన్ని బోధిస్తుంది. దుర్గామాత ఒక ఒక చేత్తో భక్తులను అనుగ్రహిస్తుంది. అలా అనుగ్రహించే చేతిలో ఓం గుర్తును మనం గమనించవచ్చు .ఓం అంటే భగవంతుని జ్ఞానం మనలో ప్రవేశిస్తుంది. ఎందుకంటే సర్వశక్తులు అందులోనే ఉన్నాయని శాస్త్రాల ద్వారా తెలుస్తోంది.ఈ ఆయుధాలు మాత్రమే కాకుండా ఆదిపరాశక్తి అయిన ఈ దేవి సింహాన్ని వాహనంగా చేసుకుని స్వారీ చేస్తుంది. క్రూరత్వం, హింసాత్మక ఘటనలకు సింహాన్ని ప్రతీకగా భావిస్తారు. అలాంటి సింహంపై స్వారీ చేయడంవల్ల దూకుడు,ఇతర దోరణులను నియంత్రించే శక్తి తనకు ఉంటుందని అందరికీ తెలియజేస్తుంది.

# మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే నాణ్యమైన ఆహారం తీసుకోవాలి

....మిర్చిబండివారికి 30 లీటర్ల గానుగ నూనె పంపిణి

....కాంగ్రెస్ నాయకులు




**చండూరు,2అక్టోబర్,ప్రభాతవార్త:** మనిషి ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది.కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే గ్రామం ఆరోగ్యంగా ఉంటుంది. గ్రామాలు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం ఆరోగ్యంగా ఉంటుందనే ఆలోచనతో ఉన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చండూరు పట్టణంలో తినుబండారాల(నూనెలో వేయించే) షాపులను ఇటీవల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు వాడుతున్న నూనె ప్యాకెట్లు, అవి ఏ ధరకు లభిస్తున్నాయనే విషయాలను ఆయన పరిశీలించారు. అటువంటి నూనెలు వాడటంవల్ల ప్రజల ఆర్యోగం దెబ్బతింటుందని,అసలే నాణ్యతలేని నూనెలు, అందులో పలుమార్లు వాడటంవల్ల వీటితో చేసు ఆహార పదార్థాలు క్యాన్సర్‌కు కారణమవుతున్నాయని ఆవేధన వ్యక్తం చేసి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నాణ్యమైన ఆహారం తీసుకోవాలని సూచించారు.నాణ్యతలేని నూనెలు వాడవద్దని నిర్వాహకులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఎటువంటి కల్తీలేకుండా గానుగతో తీసిన నూనె వాడాలని వెంటనే నిర్వాహకులకు 10వేల రూపాయలను ఇచ్చారు.గానుగ తయారు చేసే యజమాన్యంతో మాట్లాడి బజ్జీల బండ్ల నిర్వాహకులకు గానుగ నూనె వాడాలని చెప్పారు. వెంటనే మిర్చిబండి నిర్వాహకులకు గానుగ నూనెను అందించాలిన చండూరు ముఖ్య నాయకులకు చెప్పడంతో బుధవారం చండూరు పట్టనంలోని తినుబండారాల నిర్వాహకులకు 30లీటర్ల గానుగ నూనెను చండూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉచితంగా పంపిణి చేశారు. ఈ పంపిణి కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్,చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి వెంకటేష్ సుజాత యాదవ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోడి శ్రీనివాస్‌లతో ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజయంతి వేడుకలు

చండూరు,2అక్టోబర్,ప్రభాతవార్త: నల్లగొండజిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలను జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ గాంధీ ఆశయాలు ,ఆలోచనలు ప్రతి ఒక్కరూ పాటించడమే వారికి ఘనమైన నివాళి అన్నారు.ప్రతి ఒక్కరూ గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ కౌన్సిలర్ మంచుకొండ కీర్తిసంజయ్,నల్లగొండ మున్సిపల్ కౌన్సిలర్ యామ కవిత ,చండూరు గ్రంధాలయ మాజి చైర్మన్ రాజకుమారి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మాజి జిల్లా అదనపు కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు యామ మురళి, మాజి కార్యదర్శి వనమా మనోహర్, ప్రముఖ వ్యాపారులు అశోక్‌కుమార్,ఆంజనేయులు, గోపాల్,ప్రముఖ వైశ్య నాయకులు పాల్గొన్నారు.



## మునుగోడు వార్త



# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జన్మదిన వేడుకలు

మర్రిగూడ,2అక్టోబర్,ప్రభాతవార్త:



మర్రిగూడ మండలంలో జాతిపిత మహాత్మాగాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ,ప్రైవేటు ,ఆయా పార్టీల కార్యాలయాలలో మహాత్మాగాంధీ ఫోటోలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, కార్యదర్శులు, ఆయా పార్టీ మండల అధ్యక్షులు ప్రైవేటు సంస్థల యజమానులు పాల్గొన్నారు.

# నేటినుండి నాలుగు రోజులపాటు గ్రామపంచాయతీ వాటర్‌మెన్‌లకు శిక్షణ

...ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జి.వెంకటేశ్వర్లు



**మర్రిగూడ,2అక్టోబర్,ప్రభాతవార్త:** నేటినుండి నాలుగు రోజులపాటు గ్రామపంచాయతీ వాటర్‌మెన్ (నీటి సహాయకులు)లకు శిక్షణ శిక్షణా కార్య క్రమం నిర్వహించబడుతుందని ఆయా గ్రామ పంచాయతీల వాటర్‌మెన్‌లు హాజరై విజయవంతం చేయాలని మర్రిగూడ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన మర్రిగూడ మండల విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మర్రిగూడ మండలంలోని 20 గ్రామపంచాయతీల వాటర్‌మెన్‌లు చింతపల్లి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో జరుగనున్న శిక్షణ కార్యక్రమానికి విధిగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు. ఉదయం 9:30నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగనున్న ఈ శిక్షణ శిభిరానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

రామన్నపేట, అక్టోబరు2 ప్రభాతవార్త



మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో బుదవారం మహాత్మాగాంధీ 155వ జయంతిని అధికారులు ఘనంగా నిర్వహించారు. జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్బంగా ఎం.పి.డి.వో యాకూబ్‌నాయక్ మాట్లాడుతూ మహాత్ముడు దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఎ.పి.వో వెంకన్న, ఎం.పి.వో రాంప్రసాద్ పాల్గొన్నారు. అలాగే ఉత్తటూరులో మహాత్మాగాంధీ విగ్రహానికి చిట్యాలకు చెందిన సాయికృష్ణ షాపింగ్‌మాల్ యజమాని శివకోటి యాదగిరి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచి జెట్టి బాలమల్లయ్య, కోళ్ళ స్వామి, పబ్బు భిక్షం, వీరనేని నర్సింహారావు, కోళ్ళ కిష్టయ్య, కోళ్ళ కిషన్, మేడి శ్రీనివాసులు, జంగిలి మల్లేశం పాల్గొన్నారు.

# దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు గాంధీ

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు మహాత్మాగాంధీ అని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామశివారులోని మహాత్మాగాంధీ గుడిని ఆయన సందర్శించారు. మహాత్ముడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయ అర్చకులు మండలి చైర్మన్‌కు ఆశీర్వచనాలు అందజేసి, జ్ఞాపికను బహుకరించారు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లాకు చెందిన భక్తులు గాంధీకి ప్రత్యేకంగా తయారు చేయించి బహుకరించిన వెండి కిరీటాన్ని ఆయన మహాత్ముని విగ్రహానికి అమర్చారు. అనంతరం మహాత్మా గాంధీకి గుడిని నిర్మించి నేటితో పదేళ్లు పూర్తయిన సందర్భంగా మహాత్మా గాంధీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన దశాబ్ది ఉత్సవ వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. గాంధీజి చూపిన మార్గంలో నడుస్తూ, యువత తమ లక్ష్యాన్ని సాధించాలని పేర్కొన్నారు. గాంధీజి కలలను సాకారం చేసే దిశలో ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టి సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. మహాత్మాగాంధీ



నమ్మిన అహింస, సత్యాగ్రహం సిద్ధాంతాలను ప్రజలు ఆచరణలో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చీఫ్ డాక్టర్ సీత, ముఖ్య సలహాదారులు జోగినేపల్లి శ్రీనివాస్‌రావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, నాయకులు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, పల్లపు బుద్ధుడు, ముద్దసాని వెంకటరమణారెడ్డి, కోనేటి యాదగిరి నీలకంఠం లింగస్వామి, ఏదుళ్ళ అజిత్‌రెడ్డి, నీలకంఠం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ అడుగు జాడల్లో ప్రతిఒక్కరు నడవాలని, ఆశయాల సాధనకు కృషి చేయాలని మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆ గ్రామంలోని గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో గాంధీజి పాత్ర మరువలేనిదన్నారు. దేశ ప్రజలకే కాక ప్రపంచ వ్యాప్తంగా ఆయన స్ఫూర్తి ప్రధాత అని ఆయన సేవలను కొనియాడారు. మహాత్ముని పుట్టిన రోజును ప్రపంచ అహింస దినోత్సవంగా ఐక్య రాజ్యసమితి ప్రకటించిందని గుర్తు చేశారు. అనంతరం గ్రామశివారులోని మహాత్మా గాంధీ గుడిని సందర్శించి మహాత్ముని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆసమయంలో గాంధీగుడికి వచ్చిన రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులు మంజూరుచేసి సహకరించాలని కోరారు. గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, నాయకులు ముద్దసాని నీత రమణారెడ్డి, ఏదుల్ల అజిత్‌రెడ్డి, నీలకంఠం నరేష్, చేకూరి గణేష్, ఆవుల జానయ్య, సాగర్ల నాగరాజు, గుత్తా కుశల్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో .....**

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని వెలిమినేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సుధీర్ఘ పోరాటంతోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆయన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిరగోని శ్రీశైలం, నాయకులు జనగాం సత్యనారాయణ, పగిళ్ళ యాదయ్య, అంతటి సత్తయ్య, బొంతల అంజిరెడ్డి, మారగోని యాదయ్య, కొంపల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, గోలి గణేష్, దేశబోయిన మల్లమ్మ, అంతటి నర్సింహగౌడ్, టేకుల అంజిరెడ్డి, అంతటి రాజు, చింతకింది వెంకటేష్, తాటికొండ సత్యనారాయణ, నాతి భిక్షం, కాటం సత్తయ్య, గోలి మహేష్, బైకాని నాగరాజు, కర్ధారి మల్లారెడ్డి, రాము, శ్రీను, చిరగోని శ్రీశైలం, నర్సింహ, మురళి, శంకరయ్య, కిష్టయ్య, నరేష్, యాదిరెడ్డి, యాదయ్య, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

*నకిరేకల్ 02 ప్రభాతవార్త*



ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ రోజున గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పండుగను అంగరంగ వైభవంగా జరుపుతారు. ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. పార్వతి గురించి పాటలాగా పాడుతూ ఆనందంతో బతుకమ్మను జరుపుకుంటారు. ఆడపడుచులు, యువకులు, పిల్లలు, పెద్దలు తమ ఆనందాన్ని చూపే కన్నుల పండుగగా తెలంగాణ ప్రజలకు ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ ఈ బతుకమ్మ పండుగ కేవలం కుటుంబాలకు ఇంటికే పరిమితం కాదు. తెలంగాణలోని అన్ని రంగాల వారిగా విద్యా, వైద్యా, సాంకేతిక, వివిధ పరిశ్రమల్లో బతుకమ్మ వేడుకల నిర్వహణ ఎంతో కన్నుల పండుగగా చెప్పవచ్చు అనడానికి నిదర్శనంగా నకిరేకల్ నాలుగో వార్డులో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకోని మహిళలను మరింత ప్రోత్సహించే దశలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మరియు ఈరోజు పితృ అమావాస్య సందర్భంగా తమ పితృ దేవతలను స్మరించుకుంటూ వారికి నైవేద్యం పెడతారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మరియు 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, యాట మధుసుధన్‌రెడ్డి, గోలి చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట మోహన్, చెరుకూరి చెన్నయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, ఉత్తరమ్మ, వీరయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహాత్ముని వల్ల ఈరోజు స్వేచ్ఛగా ఉన్నాం

**: చందారామమూర్తి**

*కేతేపల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త:*

మహాత్ముని వల్ల ఈరోజు దేశంలో స్వేచ్ఛవాయువులు పీలుస్తున్నామని అహింస మార్గంలో స్వాతంత్ర్యం సాధించిన మహాత్మా గాంధీ ఆదర్శప్రాయులు అనొ కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా కూడా నేడు అహింస సిద్ధాంతం గాంధీ చూపిన మార్గాన్ని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా భారత మాజీ ప్రధాన మంత్రి లాలూ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పిచి కేతేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చందారామమూర్తి అన్నారు. జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా కేతేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో నిర్వహించిన గ్రామసభ కార్యాక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి వెంకన్న, జిపి సిబ్బంది, గ్రామప్రజలు ఆంద్రయ్య, ఫాతిమా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో:**

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యంపిడివో బి. శ్రీనివాస్, యంఈఓ రాజేంద్రప్రసాద్, సూపర్వైజర్ భవాని, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో :**

గాంధీ జయంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చెరుకు రోషయ్య, సిద్ధంగి రాములు తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధాశ్రమంలో అన్నదానం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని ఆదరణ, అక్షర అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పిల్లలకు వమాలయ అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయ మాజి చైర్మన్ పసునూరి పాండు రంగయ్య, భాగ్యమ్మ దంపతులు కుటుంబ సభ్యులు అన్న దాన కార ్యరకమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పసు నూరి శివరాం, సంతోషి, కాశి లక్ష్మణ్, సంతోషి, పసునూరి చంద్రశేఖర్, కవిత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కనకదుర్గ అమ్మవారికి చేనేత పట్టుచీర అందజేసిన పద్మశాలి సంఘం



**చిట్యాల, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక కనకదుర్గ అమ్మవారికి చిట్యాల భక్తమార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం చేనేత కళాకారులచే పట్టుచీరను సమర్పించారు. పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అమ్మవారి చీరను పల్లకిలో ఊరేగింపుగా కోలాటం, సన్నాయి, భజన బృందం కళాకారులచే దేవాలయానికి తీసుకువచ్చారు. ఆలయంలో జరిగే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మొదటి రోజు అమ్మవారికి ఈ తొలిచీరతో అమ్మవారిని అలంకరించనున్నారు.

# మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. బుధవారం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్‌నాయక్, పిసిసి డెలిగేట్ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య,పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్



అర్జున్‌యాదవ్, సిద్దునాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులోని ప్రాథమిక పాఠశాలలో గాంధీవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాషానాయక్, ఉపాధ్యాయులు జానయ్యగౌడ్, గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ వారు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ విభాగం, మీడియా విభాగం, ఆలయ అయ్యాగార్ల విభాగం వారితో కలిసి ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య క్రికెట్ ఆడారు. గెలుపొందిన జట్టులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మట్టపల్లిలో ఘనంగా మహాశాంతి హోమం

మఠంపల్లి అక్టోబర్ 2 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి మహాక్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి భక్త ప్రహ్లాద సహిత యోగానంద లక్ష్మీనరసింహస్వామి ప్రయాహ్నిక దీక్షగా వైఖానస శాస్త్రానుసారం ఆలయంలో పవిత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో దేవోత్సాన ఆరాధన, అష్టోత్తర శతకలశ స్థాపన, పవిత్రా రోహణం, ప్రధానహోమం , బలిహరణం, మూల మంత్ర హోమం, సర్వబేరాణం, పవిత్రారోపణం, నీరాజన మంత్రపుష్పములు తదిత ర కార్యక్రమాలను యాజ్ఞిక నిర్వాహణ ఆగమ ప్రవర బొర్రా వాసు దేవాచార్యులు ఆలయ అర్చకులచే ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 7 గం.లకు శ్రీస్వామివారికి ఉత్సవం, మహ శాంతి హోమం కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. పవిత్రోత్సవాల సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మట్టపల్లి ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని పూజా కార్యక్రమాల్లో



పాల్గొని తరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్ , కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, తూమాటి శ్రీనివాసాచార్యులు, బ్రహ్మాచార్యులు, ఫణిభూషణ మంగాచా ర్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వృక్షో రక్షతి రక్షితః కార్యక్రమంలో పాల్గొన్న బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీలక్ష్మి హయగ్రీవ దేవాలయం ఆధ్వర్యంలో బుధవారం వృక్షో రక్షిత రక్షితః కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా హయగ్రీవ దేవాలయంలో 27 నక్షత్రాలకు సంబంధించిన 27 వృక్షాలు నాటారు.

# మహత్మగాంధీ, లాల్ బహద్దూర్‌శాస్త్రి ఆశయాలను అమలు చేయాలి

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు అక్టోబర్ 2 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం జరిగిన మహత్మాగాంధీ, లాల్ బహద్దూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ గాంధీ, శాస్త్రి ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని కోరారు. మహత్మాగాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మేళ్లచెరువు గ్రామపంచాయితీ కార్యాలయంలో, వెంకటరామాపురంలో, ఎర్రగట్టుతండాలో, వేపలమాదారంలో, వెల్లటూరులో, హేమ్లతండా, కప్పలకుంటతండా, మంగలికుంటతండ, కందిబండ, నల్లబండగూడెం, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండ, రామాంజనేయతండ గ్రామపంచాయితీ కార్యాలయాలలో గ్రామ సభలు జరిగాయి. గ్రామపంచాయితీ నిధులతో ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి ప్రణాళికలు తయారు చేశారు. గ్రామ సమస్యల గురించి చర్చించారు. మహత్మగాంధీ, లాల్ బహద్దూర్‌శాస్త్రి జయంతి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్



జ్యోతి, ఎస్ఐ పరమేష్, ఎంపివో తిరుపనగరు గోపి, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేంద్రబాబు, నాగలక్ష్మి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మఠంపల్లి అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీ జయంతి సందర్భంగా మండలకేంద్రంలోని గ్రామ పంచాయితీ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం, గ్రామ పంచాయితీ సిబ్బంది ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సత్యాగ్రహాన్ని ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహత్మగాంధీ అని ఆయన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కండె వెంకటేశ్వర్లు, వంగవేటి వేణుగోపాలరావు, కొత్త సత్యనారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా రుద్రాభిషేకాన్ని విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 2 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో మొట్ట మొదటిసారిగా 45మంది నాగసాధువులచే ఎన్ఎస్పీ క్యాంపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 27న లోక కళ్యాణార్థం నిర్వహించనున్న మహా రుద్రాభిషేకం కార్యక్రమం విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. బుధవారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మహా రుద్రాభిషేకం కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా రుద్రాభిషేకంకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటి సభ్యులు గజ్జి ప్రభాకర్, ఒరుగంటి నాగేశ్వరరావు, యడ్ల విజయ్, కీతా మల్లికార్జున్, గుండా శ్రీనివాస్, కీత సుదాకర్, శ్రీనుమేస్త్రి, శివాలయం చైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్, త్రిపురమల్ల అంజయ్య, సత్యనారాయణ, రాంబాబు, మోహన్, మట్టపల్లి, లక్ష్మినారాయణ, సతీష్, నర్సింహారావు, అనిల్, గోపి, రామారావు, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

నూతనకల్,2అక్టోబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం తోపాటు తహసీల్దార్ కార్యాలయంలోజాతి పిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగామహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించిన మహనుభావుడు జాతిపిత మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిటి వంశిరాజ్,ఆర్ఐ హసన్, ప్రసాద్, సాయి,విశ్వస్, సాగర్, వ కార్యాలయాల



# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





**నల్లగొండ, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** పూజ్య బాపూజీ మహాత్మాగాంధీ జయంతి వేడుకలు బుధవారం జిల్లా కేంద్రంలో అధికారులు, రాజకీయ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో...

సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి భారత దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘంగా నివాళులర్పించారు. ఈ కార ్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఏవో శ్రీనివాస్, ఎస్బీడీఎస్పీ రమేష్, ఏఆర్డీఎస్పీ శ్రీనివాస్, సీఐ రాఘవరావు, రవికుమార్, ఆర్ఐలు సంతోష్, శ్రీనివాస్, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్ట ణంలో ఘనంగా నిర్వహించారు. రామగిరిలోని గాంధీనగర్ పార్క్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార ్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్ట్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, మున్సి పల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి పలువురు కౌన్సి లర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతజాతికి అహింసాయుత స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని సిద్ధింప చేసిన మహనీయుడని వారి జీవితం నేటి యువతరానికి అనుసరణీయమని ఆదర ్శప్రాయమన్నారు. వారి అడుగుజాడల్లో నడవడం వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార ్యక్రమంలో మాజీ ఆర్వో మాలే శరణ్యరెడ్డి, మున్సి పల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ మున్సి పల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్థీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కంచనపల్లి రవీందర్‌రావు, కోఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జమాల్‌ఖాద్రి, రంజిత్, మాజీ కౌన్సి లర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ నాయకులు శ్యాంసుందర్, వీరమల్ల భాస్కర్, వెంకటస్వామి, రాజిరెడ్డి వెంకట్ రెడ్డి, మెడిగుంట లింగస్వామి, మందడి చంద్రశేఖర్ రెడ్డి, మర్రి శ్రీనివాస్, అవినాష్, శ్రీను, ఆకు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

గాంధీ జయంతి సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వృద్ధా శ్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార ్యక్రమంలో జనయేత్రి ఫౌండేసణ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు గాదె నరసింహ, సైదులు, అశ్రమ నిర్వాహకురాలు పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

### సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో....

సమాచార హక్కు పరిరక్షణ సమతి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస మార్గంలో దేశ పౌరులను ఏకం చేసి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప వ్యక్తి మహాతా ్మగాంధీ అని చెప్పారు. ఆయన చూపిన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. ఏఏ ఖాన్ నోముల క్రాంతి యాదవ్, కాడబోయిన సాయి, మహ్మద్ షరీఫ్, ఎన్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఐఎంఏ నీలగిరి ఆధ్వర్యంలో....

గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేసన్ బ్రాంచ్ లయన్స్ క్లబ్ నల్లగొండ మండంలోని దుప్పలపల్లి గ్రామంలో సాయి చైతన్య వృద్ధాశ్రమంలో గల వృద్ధుళ మధ్య జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేసి ఉచిత వైద్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నీలగిరి అధ ్యక్షులు డాక్టర్ అనితారాణి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ హరినాథ్, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యాక్షులు డాక్టర్ పుల్లారావు, రవీందర్ రెడ్డి, శోభ, మహేష్‌లు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కలిగి ఉన్నప్పుడే నిజమైన స్వాతంత్ర్యం

-ప్రిన్సిపాల్ స్టేషన్స్ జిల్లా జడ్జీ ఎం.నాగరాజు

**నల్లగొండ, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కలిగి ఉన్నప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని, అందుకోసమే గాంధీ మహాత్ముడు కృషి చేశారని గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నల్లగొండ జిల్లా జైలులో ఏరా ్పటు చేసిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందు గా ఆయన జైలు ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జైలులో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ చెడును వదిలి మంచి మార్గంలో పయనించడానికి ప్రతి ఒక్కరూ సమాజానికి అనుగుణంగా ఉండా లని అన్నారు. చేసిన తప్పు మళ్లీ చేయకుండా తప్పును సరిదిద్దుకొని సమాజానికి ఉపయోపడే విధంగా సత్ప్రవర్తన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఖైదీలకు సూచించారు. జైలులో ఖైదీలకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వాటన్నింటిని ఉపయోగించుకుని సత్ప్రవర్తనతో బయటికి వచ్చి సమాజానికి ఉపయోపడాలన్నారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను ముఖ్యమైన దినాలలో జైలు నుండి విడుదల చేయడం జరుగుతున్నదని, అలాగే అండర్ ట్రయల్ మీటింగ్‌ల సమయంలో వారి సత్ప్రవర్తన ఆధారంగా బెయిల్ ఇవ్వడం లేదా శిక్ష తగ్గించడం వంటివి చేయడం జరుగు తున్నదని, కాంపౌండబుల్ కేసుల్లో సైతం ఈ అవకాశం ఉన్నట్లు తెలిపారు. సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ఆయన పిలుపునిచా ్చరు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ తప్పులు అందరూ చేస్తారని చేసిన తప్పును పశ్చాత్తాపంతో ఆ తప్పును సరిదిద్దుకొని తిరిగి చేయకుండా ఉండా లన్నారు. జీవితం ఒకే ఉంటుందని ఎంతమందికి మంచి చేశామన ్నదే ముఖ్యమని, జైలు జీవితం తరువాత సమాజాని, కుటుంబానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఖైదీలు బయటకు రావాలని కోరారు. ఖైదీల సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం జిల్లా జడ్జి ఆధ్వర్యంలో నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటు న్నామని, ఎలాంటి లోటు రానివ్వమని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలను అందరూ అనుసరిస్తే ఎలాంటి సమస్యలు ఉండవని, ముఖ్యంగా సత్యగ్రహం, అహింస, సాధారణ జీవితం గడపడం, సొంతంగా తన కాళ్లపై తాను బ్రతికేందుకు ప్రయత్నించడం, సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ దీప్తి మాట్లాడుతూ గాంధీజీ చెప్పిన విధంగా ల క్ష్యంగా చేరుకు నేందుకు మంచి దారిని ఎంచుకోవాలని, అటు వైపుగా అడుగు వేయాలని అన్నారు. గాంధీ సిద్ధాంతా లను ప్రతి ఒక్కరు పునరంకితం చేసు కోవాలని కోరారు. 12వ బెటాలియన్ కమాండ్ సత్య శ్రీనివాసరావు మాట్లాడుతూ సమస్యలు వచ్చినప్పుడు ఓపికతో ఉండి సరైన మార్గంలో వేళ్తే ఎలాంటి తప్పులు జరగవని అన్నారు. జిల్లా జైల్ సూపరింటెండెంట్ ప్రమోద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. జిల్లా జైలర్ బాలకృష్ణ, ఇన్చార్జి ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## నల్లగొండ




### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** సత్యగ్రహమే ఆయుధంగా, అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్రాన్ని అందించిన మహనీయుడు మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, ఏఓ శ్రీనివాస్, ఎస్బి డిఎస్పీ రమేష్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, సిఐ రాఘవరావు, రవికుమార్, ఆర్ఐలు సంతోష్, శ్రీనివాస్, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### నల్లగొండకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**నల్లగొండ, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖమాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురువారం ఉదయం 8గంటలకు హైదరాబాద్, బంజరాహిల్స్‌లోని మంత్రి నివాసం నుంచి నల్లగొండ బయలు దేరుతారు. ఉదయం 10గంటలకు నల్లగొండ పట్టణంలోని 16వ వార్డులో రూ.75లక్షల వ్యయంతో నిర్మిస్తున్న చంద్రగిరి విలాస్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. 16వ వార్డులోనే రూ.20లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఎంఎన్ఆర్ గార్డెన్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం 10.30గంటలకు ప్రకాశం బజార్‌లో రూ.95లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మటన్ మార్కెట్ భవన ప్రాంగణాన్ని ప్రారంభిస్తారు. తదుపరి రూ.35లక్షల వ్యయంతో ఎఆర్‌నగర్‌లో నిర్మిస్తున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11,30గంటలకు స్థానికంగా ఏరా ్పటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాలొ ్గంటారు. అనంతరం మధ్యాహ్నం 12.30గంటల నుంచి సాయంత్రం 5గంటలకు వరకు శ్రీనగర్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5గంటలకు నల్లగొండ నుంచి బయలుదేరి 7గంటలకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లో మంత్రి నివాసానికి చేరుకుంటారు.

### సేవా కార్యక్రమాలు అభినందనీయం

**కట్టంగూర్, అక్టోబర్ 2,ప్రభాతవార్త**

ప్రజల సౌకర్యార్థం సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని కట్టంగూర్ పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కట్టంగూర్ గౌడ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండలకేంద్రంలో రూ.30వేల విలువ చేసే బెంచ్‌లను మండలకేంద్రంలోని రాంనగర్ బస్టాప్, నల్లగొండ బస్టాప్, సూర్యాపేట స్టాప్, కురుమర్తి రోడ్డలలో ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు యర్కల సత్తయ్య, సీనియర్ జర్నలిస్టు పోగుల నగేష్‌గౌడ్, చెనగోని శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ బిల్ కలెక్టర్ చిత్తలూరి జానకిరాములు, కాపుగంటి శ్రీను, యర్కల సత్తయ్య, నర్సింగ్ శ్రీను, పొడిచేటి హరీష్, తప్సి నవీణ్, పోగుల అంజయ్య పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు

మిర్యాలగూడ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

బిసి మహిళా మంత్రి కొండా సురేఖపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటిఆర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలనికాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి,బిసి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయశాఖ, అటవీశాఖ మంత్రివర్యులు కొండా సురేఖపై సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. కెటిఆర్‌ను తక్షణమే అరెస్ట్ చేసి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొండా సురేఖకు వెంటనే క్షమాపన చెప్పాలని



లేని పక్షంలో కేటిఆర్‌ను తెలంగాణ రాష్ట్రం నుండి బహిష్క రిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి అల్లం నాగరాజు, మండల కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్‌నాయకులు బాలునాయక్, కృష్ణనాయక్, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.




## రక్తదానం చేసిన అశోక్‌నాయక్

మిర్యాలగూడ, అక్టోబర్ 2 ప్రభాతవార్త



గాంధీ జయంతి సందర్భంగా గాంధీభవన్లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో యంగ్‌బ్రిగేడ్ సేవాదళ్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులుఅడోత్ అశోక్ పాల్గొని రక్తదానం చేసినట్లు బుధవారం తెలిపారు. టీపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందు కున్నట్లు పేర్కొన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ పైలెట్ ప్రాజెక్టుకు కొణతాలపల్లి ఎంపిక

త్రిపురారం,2అక్టోబర్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా చేపట్టిన వ్యక్తిగత సమగ్రహెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వేలో భాగంగా మండలంలోని కొణతాలపల్లి గ్రామం ఎంపికైనట్లు ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి తెలిపారు. బుధవారం స్థానికంగా మాట్లాడుతూ నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ఒక రెవెన్యూ గ్రామం,నందికొండ మున్సిపాలిటీలోని 11వవార్డును పైలెట్ ప్రాజెక్టు కొరకు ఎంపిక చేశారని,మండలంలో ఎంపికైన కొణతాలపల్లి గ్రామంలో ఈ నెల 3వ తేదీనుండి 8వ తేదీ వరకు రెండు బృందాలుగా గ్రామంలోని అన్ని కుటుంబాలను సర్వే చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆరోగ్య సమస్యలు ,సంక్షేమ పథకలకు రేషన్ పంపిణీ వంటి యాక్సెస్ సేవలను కుటుంబాన్ని ఒకే వేదికగా ఏకీకృతం చేసేందుకు చేపట్టిన ఈ సర్వేను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## మహాత్ముని అడుగుజాడల్లో పయనిద్దాం

త్రిపురారం,2అక్టోబర్,ప్రభాతవార్త:

సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాలల్లో పయనిద్దామని ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి అన్నారు.మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపివో నారాబత్తోజు సుధీర్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకులు అల్లుపల్లి దయాకర్‌రెడ్డి,ఏపివో శ్యామల,సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్,కార్యాలయ, ఉపాదిహామీ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిదంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో....స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రసాద్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల వనరుల కేంద్రంలో ఎంఈవో రవినాయ క్,పిహెచ్‌సిలో వైద్యాధికారి డా. శంకర్,స్త్రీశక్తి భవన్‌లో ఎపిఎం అశోక్ కముఆర్,కెవికెలో డా.శ్రీనివాస్‌రావు,పశువైద్యశాలలో డా.నాగేందర్,గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి కోడిరెక్క రాజేందర్ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీజయంతి వేడుకలను నిర్వహించి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పోరాటపటిమను పలువురు స్మరించుకున్నారు.అదేవిదంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను మండల బారాస ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మంల మాజి అధ్యక్షులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, శ్రీనివాస్, యాదయ్య, తదితరులు ఉన్నారు.ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో:గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలు ప్రారంభం

త్రిపురారం,2అక్టోబర్,ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సందర్భంగా జరుపుకునే ఎంగిలిపువ్వు బతుకమ్మను బుధవారం స్థానిక కోదండరామాలయం వద్ద మహిళలకు ఘనంగా నిర్వహించారు. వేడుకలను ప్రారంభించిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 2నుండి 10 వరకు వివిద పద్దతుల్లో నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో భాగంగా రంగురంగుల పూలతో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మను జరుపుకుంటారన్నారు.సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని బతుకమ్మను వేడుకుంటూ సంప్రదాయ నృత్యాలతో పాటలు పాడారు. తెలంగాణలో ప్రత్యేక గుర్తింపు పొందిన బతుకమ్మ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## మోడల్ కుటుంబ డిజిటల్ కార్డుల నమోదుకు 8 టీమ్‌లు

మిర్యాలగూడ, అక్టోబర్ 2 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా డిజిటల్ ఆరోగ్య కార్డుల జారికై నిర్ణయించింది. అందులో భాగంగామిర్యాలగూడ అసెంబ్లీ నియోకవర్గం పరిధిలో ఆరోగ్య డిజిటల్ కార్డుల జారీకి ఒక వార్డు, ఒక గ్రామపంచాయతీని గుర్తించారు.మోడల్ గ్రామంగా మిర్యాలగూడ మండలంలోని రుద్రారం గ్రామాన్ని ఎంపిక చేయగా మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో 23వ వార్డుఅశోక్‌నగర్‌లో మోడల్ నమోదు కేంద్రాలను గుర్తించారు. వీటి పరిధిలో డిజిటల్ ఆరోగ్య కార్డుల నమోదుకై మొత్తం 8టీమ్‌లను ఏర్పాటు చేసి ఒక్కో టీమ్‌లో నలుగురు చొప్పున 32మంది సిబ్బందిని నియమించినట్లు అధికారులు పేర్కొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

నూతనకల్,2అక్టోబర్,ప్రభాతవార్త:

అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యని పట్టుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ మహేందర్‌నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామశివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా, అటుగా వస్తున్న బోలెరో ట్రాలీ వాహనాన్ని ఆపి చెక్ చేయగా,అందులో ఇద్దరు వ్యక్తులు మరిపెడ బంగ్లాకు చెందిన బుద్ధ శ్రీనివాస్, బాదావత్ సురేష్‌లు 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాపునత చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గిరిజన తండాలో మహాత్మ గాంధీ జయంతి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పుట్టగూడెం గిరిజన తండాలో బుధవారం జాతిపిత మహాత్మ గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మలోత విఠల్ నాయక్ మాట్లాడుతూ.. అందరూ మహాత్మా గాంధీ బాటలో నడవాలని ఆశయ సాధనలు సాధించాలని గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి అని అన్నారు. గ్రామ పెద్ద మనిషి లచ్చ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాములు నాయక్, రాంజీ నాయక్, మాన్య నాయక్, రవీందర్ చౌహాన్, మాజీ సర్పంచ్ దేవి రాములు, రాణీ, వసంత, హరి నాయక్, సూర్య నాయక్, కీర్యా నాయక్, ఆంజనేయులు, నాగరాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

పెన్‌పహాడ్,2అక్టోబర్,ప్రభాతవార్త:

బతుకమ్మ సంబరాల్లో తొలి ఘట్టం ఎంగిలిపువ్వు బతుకమ్మ. బుధవారం బతుకమ్మ సంబరాలు ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభం అయ్యాం ఏ.మం డలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు అంబరంద్రంలో ఆడబిడ్డలు, మహిళలు, చిన్నారులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి ,రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి డప్పు వాయిద్యాల మద్య ముత్యాలమ్మ చెరువుకట్టవద్దకు చేరుకుని బతుకమ్ములను ఒక చోట చేర్చి పూజలు చేసి ఒక్కేసిపువ్వేసి చందమామా ఒక్క జాము ఆయే చందమామ అంటూ బతుకమ్మ పాటల మద్య కోలాటాలతో ఉత్సాహంగా నృత్యాలు చేశారు.ఈ దృశ్యం తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేసింది.గ్రామంలో మహిళలు అందరూ ఒక చోట కలవడం ఆనందం కలిగించిందన్నారు. అనంతరం చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఒక రోజు ముందునుండి గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు తమ సిబ్బందితో ముత్యాలమ్మ చెరువు కట్ట వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రదేశాలను శుభ్రం చేయించి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మహిళలు ఈ ఏర్పాట్లపట్ల గ్రామపంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మల్యాలలో ఘనంగా గాంధీ జయంతి

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పంచాయతీ ఈవో సంగెం శ్రీకాంత్ తో పాటు సిబ్బంది, పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంతేకాకుండా స్థానిక మండల పరిషత్ పరిషత్ దారిలోని సోనియాగాంధీ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ రెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఈమామ్ రఘు, మల్లేశం, అంజయ్య పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## గ్రామానికి బస్సు రావాలని గ్రామస్తుల ధర్నా

నూతనకల్,2అక్టోబర్,ప్రభాతవార్త:

మా గ్రామానికి బస్సు రావాలని మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన యువకులు 365 జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట డిపోకు చెందిన హైద్రాబాద్ బంగ్లా ఎక్స్‌ప్రెస్ బస్సు సుమారుగా 15,20 సంవత్సరాలనుండి గ్రామం మీదుగా వెళ్లేదని , గత కొన్ని నెలలుగా గ్రామంలోకి రాకుండా బైపాస్‌నుండి వెళుతుండటంతో గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల గల చందుపట్ల,ముకుందాపురం,కొత్తపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని పలుమార్లు ఆర్టీసి డిఎంకు చరవాణి ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే నల్లగొండ ఆర్‌ఎంకి కూడా వివరించామని,అనంతరం సూర్యాపేట డిఎంను కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని ,అయినప్పటికీ బస్సు గ్రామంలోకి రాకుండా బైపాస్ నుండి వెళుతున్న కారణంగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. పోలీసులు వచ్చి ఆర్టీసివారితో మాట్లాడుతామని సర్దిచెప్పడంతో ధర్నా విరమించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఆర్‌ఎం.బిఎంలు ఆలోచన చేసి బస్సు యదావిధిగా



ఎర్రపహాడ్ గ్రామం నుండి వెళ్లేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.బుధవారం మరోసారి సూర్యాపేట డిఎం ఆఫీస్‌కు వెళ్లి ఈ బస్సు గ్రామానికి రావాలని కోరుతూ వినతి పత్రం అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి గాడుదుల లింగరాజు, వార్డు సభ్యులు నారగాని యాస్వామి, లింగాల మల్లేష్‌గౌడ్, గౌడిచర్ల మోజేష్, చిర్ర ఉమేష్, గౌడిచర్ల నరేష్,చిర్ర మధు, లింగాల మల్లేష్,అనంతుల సాయి, అనంతల ఉదయ్, గుండగాని మహేష్, అనంతల మహేష్, మోడెం మధు,శీలం మహేష్, అనంతుల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శాలకు నిలువెత్తు రూపం మహాత్మాగాంధీ

**ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు**

పెన్‌పహాడ్,2అక్టోబర్,ప్రభాతవార్త:



మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో , గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కారాృలయంలో ఎంపిడివో జంజనం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు.మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సత్యం అహింస మార్గాలను పాటించి ఈ సమాజానికి ప్రచారం చేసిన మహానుభావుడు గాంధీజీ అని కొనియాడారు.మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో ఎపిఎం అజయ్ నాయక్ ఆధ్వర్యంలో,పిఎసిఎస్ చీదెళ్ల కార్యాలయంలో గాంధీ విగ్రహానికి సెక్రటరీ వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. లింగాల గ్రామంలో నవయూత్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి యూత్ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపివో సంజీవయ్య,ఎపిఓ రవి,పంచాయతీ కార్యదర్శులు,సెర్ఫ్‌లో ఇన్చార్జ్ సిసిలు జయమ్మ,ఆశ ,కళ్యాణి,అకౌంటెంట్ స్వరూప,పిఎసిఎస్ సిబ్బంది ఒగ్గు సైదులు,నవయువ యూత్ నాయకులు తాటిపాముల వెం కటేశ్వంప్ల,షేక , వెంకయ్య, సత్యనారాయణ, రైతులు కొండా సుధాకర్,ఒగ్గు జలంధర్,సాయి ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉపాధిహామి గ్రామసభలు

పెన్‌పహాడ్,2అక్టోబర్,ప్రభాతవార్త:



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా 2025-26 సంవత్సరానికి సంబంధించి అభివృధినద పనులనుగుర్తించేందుకు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర వ్హిoచారు. ఈ సందర్భంగా ఎంపిడివో జంజనం వెంకటేశ్వర్‌రావు ,ఎంపివో దాసరి సంజీవయ్య, గూడెపుంట తండా , దోసపహాడ్ గ్రామాల్లో ప్రత్యేక అధికారులుగా పాల్గొని మా ట్లాడారు. పల్లెలు పట్టుగొమ్మలని మహాత్మాగాంధీ మాటలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలను బలోపేతం చేసే దిశగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంఅమలు కోసం రాష్ట్రంలో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించాలని నిర్ణయించి ,ఇందుల భాగంగా అక్టోబర్ 2 గాంధీజయంతి సందర్భంగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని గ్రామీణ కూలీలు సదినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపివో రవి, ఈపి మహేష్, టిఏలు ఏకస్వామి, అనూష,పంచాయతీ కార్యదర్శులు జానీ, సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్లు వెంకటేష్, సిబ్బంది,గ్రామాల కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల సీనియర్ ఉపాధ్యక్షులుగా సూర్యం నాయక్

**..అభినందనలు తెలిపిన మామిడి వెంకన్నగౌడ్**

పెన్‌పహాడ్,2అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిన్నగారకుంట తండా గ్రామానికి చెందిన దారావత్ సూర్యం నాయక్ జాతీయ స్థాయి ఎస్‌బిఐ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ ఉపాధ్యక్షులుగా ఇటీవల పాట్నాలో జరిగిన జాతీయ ఆ సంఘాల సమావేశంలో ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికపట్ల బుధవారం బుధవాంర కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్ హర్షం వ్యకనతం చేస్తూ పూలగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఇప్పటికే ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్, ఎస్‌బిఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ టిఎస్ అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆయన జాతీయ స్థాయిలో సీనియర్ ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల ఆయన బంధువులు స్నేహితులు ,శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యం నాయక్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ సమస్యలపై నిరంతరం ముందుండి ఉధ్యమిస్తానని తెలిపారు. అభినందనలు తెలిపినవారిలో మిర్యాలగూడ మాజి జెడ్పీటిసి దోసపాటి శ్రీనివాస్,బొల్లికొండ వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

నూతనకల్,2అక్టోబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు,యువతులు , తెలుగింటి ఆడపడుచులంతా రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ,ఇంట్లో గౌరీ మాతను నెలకొల్పి అనంతరం ఆడపడుచులంతా బతకమ్మలను చేతబట్టుకుని కోలాటాలనడుమ ఉయ్యాలలు ఊగుతూ నృత్యాలు, భజనలతో బతుకమ్మ ప్రాంగణానికి చేరకుని ఆడపడుచులంతా ఒక్కచోట చేని ఆటలు ఆడి పాటలు పాడారు.ఈ దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఆయా గ్రామాల్లోని చెరువులవద్ద బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు , అధికారులు, ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ

మోతె,2అక్టోబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువరు మాట్లాడుతూ పవ్వులను ఆరాధించే ఏకైక సంస్కృతి తెలంగాణ రాష్ట్రంలోనే ఉందన్నారు మహిళలు బతుకమ్మ పాటలతో ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా జరుపుకున్నారు.అనంతరం స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మోతె,2అక్టోబర్,ప్రభాతవార్త:



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ .ప్రైవేట్ కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంఘమిత్ర,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఆంజనేయులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ అహింసా మార్గం ద్వారానే దేశాని స్వాతంత్ర్యం సాధించారని ,ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు ,సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లం పట్టివేత , ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

నూతనకల్,2అక్టోబర్,ప్రభాతవార్త:



నల్లబెల్లం పటికను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ మహేందర్ నాథ్ తెలిపారు.బుధవారం వారు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో వాహనాల తనఖీ నిర్వహిస్తుండగా, సూర్యాపేటనుండి తుంగతుర్తివైపు వస్తున్న ప్యాసింజర్ ఆటో ఆపి చెక్‌చేయగా, అందులో ఇద్దరు వ్యక్తులు లకావత్ హరిసింగ్,భూక్యా మలుసూర్‌లు ఇద్దరు అక్రమంగా నల్లబెల్లం పట్టికను రవాణా చేస్తుండగా, వారిని పట్టుకొని ఆటో సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**భువనగిరి ప్రభాతవార్త:**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి శోభారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**గుండాల ప్రభాతవార్త:**

వెల్మజాల గ్రామంలో కొమ్మగాళ్ల కుమార్ తండ్రి కొమ్మగాళ్ల రాజయ్య ఆకాల మరణం చెందడంతో 2006-07 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆపన్న హస్తం అందించారు. కష్ట కాలంలో తోటి మిత్రునికి తమ వంతు ఆర్థిక సహాయముగా రూ.14,500ను అందించడం పట్ల స్థానికులు అభినందించారు.

# నకిలీ కరెన్సీ చలామణి చేస్తే వ్యక్తుల గుట్టురట్టు

### రూ.1లక్ష 60వేల నకిలీ 5వందల నోట్లు, 5సెల్‌ఫోన్‌లు స్వాధీనం

### 452/2024, 179, 318(4)బీఎన్ఎస్ సెక్షన్‌ల నమోదు

**కోరుట్ల, ప్రభాతవార్త**

గత కొంత కాలంగా చిరువ్యాపారులే లక్ష్యంగా చేసుకొని రూ. 5వందల నకిలీ నోట్లను చలామణి చేస్తు కోరుట్లలో కలకలం సృష్టిస్తున్నారు. పట్టణంలో గుట్టుచప్పుడు కాకుండా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఈ నకిలీ కరెన్సీని పట్టణంలో పాటూ పరిసర ప్రాంతాల్లో విస్తరింపజేస్తు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలోనే ఈ నెల 28న సాయంత్రం 6గంటల సమయంలో పట్టణానికి చెందిన బంగారి సాయన్న అనే వ్యక్తి కొబ్బరిబొండాలు అమ్ముకుంటు జీవిస్తుండగా గత 10రోజుల క్రితం ఆ వ్యక్తి వద్దకు గుర్తు తెలియని వ్యక్తి వ్యక్తి వచ్చి ఒక కొబ్బరి బొండం రూ.40లకు కొనుగోలు చేసి రూ.5వందల నోటు ఇవ్వగా ఆ వ్యాపారి తిరిగి రూ. 460లను వాపస్ ఇచ్చారు. తర్వాత ఆ డబ్బులను సాయన్న లెక్కించుచుండగా రూ. 5వందల నోటు తేడాగా కనిపించడంతో అతను కోరుట్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు పర్యవేక్షణలో కోరుట్ల సీఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేయగా ఈ నెల 1న కోరుట్ల పట్టణంలోని తిలక్‌రోడ్‌లో గల ఓ ఇంటిలో కొందరు వ్యక్తులు నకిలీ నోట్ల సరఫరా చేయుటకు సమావేశమైనారని విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు కోరుట్ల సీఐ సురేష్‌బాబు, ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది సంయుక్తంగా వెళ్లారు. అక్కడ ఉన్న ఐదుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని పట్టుకొని విచారించగా భయపడుతూ వారి పేర్లు చెప్పకుండా తడబడుతున్నారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని తనిఖీ చేయగా వారి వద్ద రూ.5వందల నోట్ల కట్టలు లభించాయి. ఈ నోట్లు ఎక్కడి అని ప్రశి ్నంచడంతో నకిలీ నోట్లని చెప్పడంతో వాటిని నకిలీ నోట్లని ధృవీకరించేందుకు బ్యాంక్ అధికారుల వద్దకు పంపగా అవి నకిలీ నోట్లని ధృవకరించారు. ఆ ఐదుగురు వ్యక్తులను పూర్తి స్థాయిలో విచారించగా ఏ-1 రాజస్థాన్ నుండి రూ.2లక్షల నకిలీ 5వందల నోట్లను గుర్తు తెలియని వ్యక్తి నుండి తీసుకువచ్చి నిందితుడు ఏ-2 ద్వారా ఏ-3,4,5లకు ఇట్టి నోట్లను ఇచ్చి చలామణి చేయాలని చెప్పాడు. ఈ క్రమంలోనే చిరువ్యాపారులే లక్ష్యంగా చేసుకొని కోరుట్ల పట్టణంతో చలామణి చేయడంతో ఎవరూ గ్రహించలేదని సమాచారం అందించడంతో తిరిగి పట్టణంతో పాటూ పరిసర ప్రాంతాల్లో ఇట్టి నోట్లను సులభంగా చలామణి చేసేందుకు గత నెల 30వ తేదిన పట్టణంలోని నివాసం ఉండే ఇంటికి మిగితా నలుగురు చేరుకొని వారి నకిలీ నోట్లను చలామణి చేయుటకు ఈ నెల 1వ తేదిన మధ్యాహ్నం 3గంటలకు సమావేశం అయ్యారు. నకిలీ నోట్లను చలామణి చేసే వ్యక్తులు సమావేశం అయిన సమాచారం అందిన పోలీసులు దాడి చేయగా 5గురిని పట్టుకొని వారి వద్ద నుండి రూ. 1లక్ష 61వేల నకిలీ 5వందల నోట్లు, 5సెల్‌ఫోన్‌లు సా ్వధీనం చేసుకున్నట్లు సీఐ సురేష్‌బాబు తెలిపారు. నిందితులను పట్టుకోవడానికి చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల సీఐ సురేష్‌బాబు, కోరుట్ల ఎస్సై శ్రీకాంత్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావులు అభినందించారు. ఈ నకిలీ నోట్లను చలామణి చేయడంలో హైదరాబాద్, జగిత్యాల, కథలాపూర్‌కు చెందిన వ్యక్తులని తెలియగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారి వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు.

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి

**శాలిగౌరారం 02 ప్రభాతవార్త**



శాలిగౌరారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద మహాత్మ గాంధీ విగ్రహం వద్ద అన్నబోయిన సుధాకర్ కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ అహింస మార్గంలో భారత స్వాతంత్ర్యం సాధించిన మహాత్మ గాంధీ ఆదర్శప్రాయులని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా కూడా నేడు అహింస సిద్ధాంతం గాంధీ చూపిన మార్గాన్ని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. లాల్ బహదూర్ శాస్త్రి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బైరవుని బండ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండ రేణుక అశోక్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గూని వెంకటయ్య, ఎస్సీ సెల్ మహిళ విభాగం మండల అధ్యక్షురాలు ఎర్ర చైతన్య, బిసి సెల్ అధ్యక్షులు, పిఏసిఎస్ డైరెక్టర్ నోముల రవి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మారుపాక శ్రీధర్, మాదారం మాజీ ఎంపిటిసి నోముల జనార్ధన్, మాజీ సర్పంచ్‌లు అల్లి సైదులు, బెల్లి వీరభద్రం, బొమ్మగాని రవి, నరిగే శంబయ్య, నిమ్మల కృష్ణమూర్తి, కడారి అంజయ్య, పుల్లూరు దేవేందర్, మంగదుడ్ల శ్రీను, వేముల ఇద్దయ్య, పడాల రమేష్, రాచకొండ యాదగిరి, బోడ దానయ్య, బొడ్డు సోమయ్య, బొడ్డు సోమలింగయ్య, ఎల్లంకి సైదులు, వేముల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ లో గాంధీ జయంతి వేడుకలు

**-- నివాళులు అర్పించిన ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండల కేంద్రంలో మహత్మ గాంధీ జయంతి సందర్భంగా బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మహత్మా గాంధీకి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ... మహత్మ గాంధీ అహింస మార్గంలో పోరాడి భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన జాతిపిత మహత్మ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, డైరెక్టర్లు కళ్ళపల్లి సతీష్, మెరుపుల మహేష్, గంగిపల్లి లచ్చయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ వద్ద మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు శాలువాలతో సత్కరించి మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు ప్రశంస పత్రాలను అందించారు.స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## జెల్ల పరమేష్ యువసేన ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

**రాజాపేట ప్రభాతవార్త:**



మహాత్మా గాంధీ జయంతిని బుధవారం బేగంపేట గ్రామంలో జెల్ల పరమేష్ యువసేన ఆధ్వర్యంలో జాతిపిత విగ్రహానికి అన్ని రకాల పూలమాలతో అలంకరించి గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెల్లా పరమేష్ యువసేన అధ్యక్షులు జెల్ల పరమేష్, సభ్యులు కరుణాకర్, నగేష్, బాలు, సురేష్, రాజయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట రైతులకు పాల క్యాన్లు అందజేసిన మంత్రాల సుమన్

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బేగంపేట గ్రామములో హెరిటేజ్ పాల కేంద్రంలో గ్రామ రైతులకు సహాయంగా బుధవారం మంత్రాల సుమన్ పాల క్యాన్లను అందజేశారు. బేగంపేట గ్రామంలో హెరిటేజ్ పాల కేంద్రంలో డబ్బులు తవ ఎకు సకాలంలో అందజేస్తున్నట్లు రైతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు బోడపట్ల బీరప్ప, చిగుర్ల లింగం, గౌర వినయ్ కుమార్, మూల నరేందర్, బీ.అశోక్, చిగుర్ల ప్రదీప్ తదితరులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## కల్వపల్లి మాజీ సర్పంచి గుంటి కమలమ్మ మృతి

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామ మాజీ సర్పంచి గుంటి కమలమ్మ అనారోగ్యం బారిన పడి బుధవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేసి గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు

## ఎపంఈడీవో కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ జయంతి

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేటలోని ఎంపీడీవో కార్యాల యం వద్ద బుధవారం మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిం్వపి ాంచారు. జాతిపిత చిత్రపటానికి పూ ల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ కిషన్, ఇతర కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సోమవారం గ్రామంలో రెండు బెల్ట్ షాపులలో మద్యం పట్టివేత

**రాజాపేట ప్రభాతవార్త:**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజైన బుధవారం రాజాపేట మండలం సోమవారం గ్రామంలో రెండు బెల్ట్ షాపులలో 25 లీటర్ల మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు. మద్యం బాటిల్లను సీజ్ చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, పోలీస్ బృందం పాల్గొన్నారు.

# హింసా మార్గంను ఎంచుకోవడం సమాజానికి శ్రేయస్కరం కాదు

**- సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 2 ప్రభాతవార్త



క్షణికావేశంలో నేరాలకు పాల్పడి హింసామార్గాన్ని ఎంచుకోవడం సమాజానికి శ్రేయస్కరం కాదని, జైలు జీవితం గడుపుతున్న వారికి మానసిక పరివర్తన, సంస్కరణలకు వేదిక జైలేనని దానిని శిక్షాగారంగా భావించకూడదని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా స్థానికసబ్ జైలులో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. వ్యక్తిగత ప్రతిష్ట కొరకు ఎదుటి వ్యక్తిపై దౌర్జన్యానికి, దాడులకు పాల్పడికేసుల పాలై జైలులో ఉండటం వల్ల కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందన్నారు. ఎదుటి వ్యక్తిపై కక్ష పెంచుకొని అతనిపై కక్ష సాధింపు చర్యలకు ఏ మాత్రం పాల్పడవద్దని, నేర రహిత సమాజానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ఆంగ్లేయులు వర్తకంకొరకు మన దేశానికి వచ్చి మనదేశ విలువైన సంపదను కొల్లగొట్టి తమ దేశానికి తరలించుకు పోయారన్నారు. గాంధీజీ అనేక సత్యాగ్రహాలు చేసినప్పటికీ స్వాతంత్ర ఉద్యమకారులను ఒక్కతాటిపై తీసుకురావడానికి విశేష కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సంపాదించిన స్వాతంత్రాన్ని మన స్వార్థపూరిత మనస్తత్వంతో నేరాలకు పాల్పడి ఆ స్వాతంత్ర్యాన్ని హరింపజేస్తుండటం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా సబ్ జైలులోని ఖైదీలకు న్యాయమూర్తులు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం న్యాయమూర్తులు, న్యాయవాదులు, స్థానిక న్యాయస్థానం అవరణలో చెత్తను ఊడ్చి స్వచ్ఛ భారత్ కార ్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐ చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్య, ఏజిపి బాణోతు సురేష్‌కుమార్, సబ్ జైలు సూపరిండెంట్ మంగ్తానాయక్, న్యాయవాదులు నగేష్‌రాథోడ్, శంకర్‌నాయక్, సంధ ్య, జైలు సిబ్బంది మంత్రిప్రగడ సీతారాంచందర్‌రావు, కోర్టు సూపరిండెంట్ పానుగోతు సైదానాయక్, శ్యాంకుమార్, సుశీల, న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

నేరేడుచర్ల అక్టోబర్ 2 ప్రభాతవార్త



మహాలయ అమావాస్య సందర్భంగా వాసవి వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో దాతల సహకారంతో గురువారం స్తానిక ప్రధాన కూడలి సమీపంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి సోమప్ప మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, రాచకొండ రవికుమార్, గుండా సత్యనారాయణ, పోతుగంటి సత్యనారాయణ, శ్రీనివాసరావు, రవి, రమేష్, చంద్రకళలు ఆర్థిక సహకారం అందజేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్లబ్‌ల అధ్యక్షులు గెల్లి లక్ష్మినరసింహారావు, గెల్లి లక్ష్మిప్రసన్న, తాళ్లూరి శ్రీనివాస్, గరిణె జ్యోతి, రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాస్, ఊట్కూరు నటరాజు, పాల్వాయి గోపాలకృష్ణ, ఉప్పల పుల్లయ్య, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, రాచకొండ అంజయ్య, పాల్వాయి రమేష్, గజ్జల కోటేశ్వరరావు, రవికుమార్, రాము, గర్నె వాసు, శ్రవణ్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులు

**- ఇద్దరిపై కేసు నమోదు**

**- రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం**

**- 3 లీటర్ల నాటుసారా, 100 కిలోల బెల్లం పట్టివేత**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 2 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెండు కేసుల్లో ఇద్దరిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిఐ జి.నాగార్జునరెడ్డి బుధవారం తె లిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కాలవపల్లితండాకు చెందిన దుగ్గి శ్రీనివాస్ అనే వ్యక్తి తమ ద్విచక్ర వాహనం హీరో హోండా షైన్‌పై 3 లీటర్ల నాటు సారా, 50 కేజీల బెల్లం తరలిస్తుండగా కాలవపల్లి స్టేజి వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే హుజూర్‌నగర్ మండలానికి చెందిన షేక్ అబ్దుల్లా అను వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై సుమారు 50 కేజీల బెల్లం తరలిస్తుండగా రాయినిగూడెం గ్రామం వద్ద పట్టుకొని బెల్లంతోపాటు తనవాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెన్నెల, సిబ్బంది నాగయ్య, నాగరాజు, రవికుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 2 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్ పట్టణంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బుధవారం ఎస్ఐ జి.ముత్తయ ్య తెలిపిన వివ రాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వేలాద్రి గ్రామానికి చెందిన పెసరమల్లి నరేష్‌బాబు (32) గత కొన్ని సంవత్సరాలుగా హుజూర్‌నగర్ పట్టణంలోని అంబేద్క ర్ కాలనీలో నివాసం ఉంటు కోదాడ పట్టణంలోని మహా సిమెంట్ లారీ ట్రాన్స్‌పోర్ట్ నందు అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తునా న్నడు. రోజు మాదిరిగానే కోదాడకు వెళ్లి విధులు ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలో రాత్రి 9 గం.ల సమయంలో హుజూర్‌నగర్ పట్టణంలోని మల్లన్ననగర్ కాలనీ వద్దకు రాగానే 05 యుఏ 72 24 గల టిప్పర్ లారీ మృతుడు సురేష్‌బాబు వాహనాన్ని వెనుక నుండి టక్కర్ ఇవ్వగా మృతుడు కిందపడటంతో తలకు బలమైన గాయాలు తగిలి అక ్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుని తమ్ముడు పెసరమల్లి ఆదినారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాపు ్త చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గాంధీజి విగ్రహానికి పాలాభిషేకం

నేరేడుచర్ల అక్టోబర్ 2 ప్రబాతవార్త

తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కల నడుమ నిరాదరణకు గురైన గాందీజీ విగ్రహానికి బుధవారం బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ నాయకులు నవీన్‌కుమార్ మాట్లాడుతూ కోదాడ, మిర్యాలగూడ రహదారి విస్తరణలో భాగంగా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఉన్న గాందీజి విగ్రహాన్ని తొలగించి తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో వదిలేశారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలు నిర్వహణకు ప్రభుత్వం అదికారులకు నిదులు విడుదల చేసినప్పటికీ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీజి విగ్రహానికి నివాళులర్పించడంలో విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీలకర్ర రామస్వామి, సతీష్‌రెడ్డి, బాస్కర్, ఇంతియాజ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 2 ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒకే భాష, ఒకే ఎన్నిక అనే నినాదంతో జమిలి ఎన్నికలు నిర్వహించాలని ఆర్డినెన్స్ తీసుకు రావడం రాజ్యాంగ విరుద్ధమని సిపిఎంజిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో నిర్వహించిన సిపిఎం పార్టీ గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడానికి ఆర్‌ఎస్‌ఎస్ విధానాన్ని ముందుకు తెచ్చి బిజపి ప్రభుత్వం బలవంతంగాజమిలి ఎన్నికలను తెర మీదకు తీసుకు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్, శాసనసభలతోపాటు సర్పంచ్, జడ్పీటిసి మెంబర్‌తో సహా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే కేం ద్ర ప్రభుత్వ యోచనను సీపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పను ్నల భారాలను మోపడానికి పోటీ పడుతున్నాయన్నారు. జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, చింతకుంట్ల వీరయ్య, సైదులు, కోటేశ్వరరావు, వెంకటనారాయణ, రవి, సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని బోధనలు అనునిత్యం అనుసరణీయం

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 2 ప్రభాతవార్త



మహాత్మా గాంధీ బోధనలు అనునిత్యం అనుసరణీయమని మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్,మాజీమున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావులు అన్నారు. బుధవారం మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి వారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గాంధీజీ చూపిన అహింసా మార్గంలో నడిపించి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, పచ్చదనం, పారిశుద్ధ ్య వంటి సామాజిక సేవా కార్యక్రమాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. గాంధీజి సత్యం, అహింస మార్గ ంలో ప్రయాణించి దేశానికి స్వాతంత్రం సంపాదించారన్నారు. కానీ గాంధీవారసులమని చెప్పుకునే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, భావప్రకటన స్వేచ ్చను హరించే విధంగా ఆంక్షలు విధించి ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయడం ప్రజాస్వా మ్య వ్యవస్త మనుగడకే ప్రమాదం అన్నారు. మహాత్ముడు ప్రబోధించిన భావాలను నేటి సమాజంలోని యువతరానికి శిరోధార్యమన్నారు. ఈ కార్యక్రమంలో రతశ్రీ, పుష్ప, సైదా, లాలు, శ్రీనివాసచారి, రవీందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు

నేరేడుచర్ల అక్టోబర్ 2 ప్రబాతవార్త



తెలంగాణ సంస్కృతి సా ంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు బుధవారం నేరేడుచర్ల పట్టణంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆలయాలు, ఆపార్ట్‌మెంట్లు, పలుచోట్ల సందడిగా మారాయి. మహిళలు ఆటపాటలతో అలరించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు 9రోజుల పాటు కొనసాగుతాయి. శ్రీవిజయదుర్గ ఆపార్ట్‌మెంట్, ఎస్‌ఆర్‌కె అపార్ట్‌మెంట్, శివాలయం, విద్యానగర్, పాత నేరేడుచర్లలో అందంగాఆకర్షణీయంగా రంగు రంగుల పూలతో అలంకరించి పేర్చి తెచ్చిన బతుకమ్మలకు మహిళలు, యువతులు పూజలు చేశారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ శ్రీలక్ష్మి నీ మహిమలు.. గౌరమ్మ చిత్రమై తోచునమ్మా... ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ... చిత్తు చిత్తుల బొమ్మ..శివుని ముద్దుల గుమ్మ ...పాటలు పాడుతూ సందడి చేశారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:

పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మహాత్మ గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఎంపీడీవో శంకరయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. గాంధీ జయంతిలో భాగంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అన్ని గ్రామాల్లో పంచాయతీల ఆవరణంలో గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దేవేందర్, ఎంపీవో ప్రేమలత, ఎల్లయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

తిరుమలగిరి 02 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం నాడు జాతిపిత మహాత్మగాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ముఖ్య అతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీ అడుగుజాడల్లో మనందరం నడవాలని హింసతో ఏమి సాధించలేమని అహింసవాదంతోనే ఏదైనా సాధించవచ్చని నిరూపించి బ్రిటిష్ వాళ్ల చెర నుండి దేశానికి స్వాతంత్రం తెచ్చి ప్రజల్లో మహాత్మగా పేరు గావించిన జాతిపిత మహాత్మ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు, కౌన్సిలర్లు రఘునందన్‌రెడ్డి, జితేందర్, ప్రజాప్రతినిధులు, శానిటరీ ఇన్స్‌ఫెక్టర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో :**

తిరుమలగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బి.లాజర్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడిచి దేశాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేష్, సోమనర్సయ్య, వెంకన్న, ప్రతాప్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో :**

తహసీల్దార్ కార్యాలయంలో గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ హరిప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై గ్రామసభ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉపాధి హామీ గ్రామ సభను గ్రామ ప్రత్యేక అధికారి, మండల తహసిల్దార్ దేశ్యా నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో పనుల గుర్తింపు, లేబర్ బడ్జెట్, ప్రణాళికలను గూర్చి మొదటి గ్రీఆమ సభను నిర్వహించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1 వరకు ముగియడంతో గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి సమస్యలను పరిష్కరించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు నారా భాగ్య, తోట భాగ్యలక్ష్మి, కారోబార్ పలుగుల ప్రశాంతి, ఆశా వర్కర్లు పలుగుల హంస వేణి, పలుగుల విమల, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన తునికి రాజయ్యకు రూ.60వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆయన నివాసంలో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్నారం రాజు, చింత శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగ

తిరుమలగిరి 02 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగను మహిళలు నిర్వహించుకున్నారు. తెల్లవారిజాము నుండే గ్రామాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఉంటాయి. యువకులు ఉదయం చెలకలకు వెళ్లి తంగేడు పువ్వు తెచ్చి చెల్లెళ్లకు అక్కలకు ఇవ్వడంతో వారు బతుకమ్మను అలంకరించి సాయంకాలం చెరువుల వద్దకు వెళ్లి మహిళలంతా ఒక తాడ చేరి బతుకమ్మ ఆటలు ఆడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో చెరువులు కుంటల వద్ద స్పెషల్ ఆఫీసర్లు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తిరుమలగిరి పాత గ్రామం పెద్ద చెరువు వద్ద మున్సిపాలిటీ వారు మహిళలు బతుకమ్మ ఆట ఆడుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ పరిధిలోని ఎక్స్‌రోడ్ సమీపాన ఎర్రకుంట వద్ద మహిళలకు డిజె ఏర్పాటు చేశారు. మహిళలు బతుకమ్మ ఆడడానికి బతుకమ్మ ఘాటు ఈసారి ప్రత్యేకంగా నిర్మించడంతో మహిళలు అంతా సంతోషంగా బతుకమ్మ ఆటపాటలతో మునిగిపోయారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు బతుకమ్మ ఎత్తి మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు. బతుకమ్మ ఘాట్‌ల వద్ద మహిళలకు ఏలాంటి అంతరాయం ఏర్పడకుండా లైట్లు మరియు అన్ని వసతులు ఇటు మున్సిపాలిటీ అటు గ్రామపంచాయతీ వారు ఏర్పాటు చేశారు. ఎంతో సంబరంగా మహిళలు బతుకమ్మ ఆట ఆడడానికి అన్ని సమకూర్చిన తర్వాత సాయంత్రం వర్షం రావడంతో మహిళలు నిరాశకు లోనయ్యారు. వర్షం వెలిసిన తర్వాత దగ్గరలోని కుంటలు చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామ పంచాయతీ పెద్దలు, మున్సిపాలిటీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

నాగార్జునసాగర్ 02 ప్రభాతవార్త



మహాత్మ గాంధీ ఆశయాలు సాధించేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు జంగయ్య అన్నారు. బుధవారం పైలాన్ గాంధీ పార్క్ ఏర్పాటు చేసిన గాంధీ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ గాంధీ గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, దర్శి శ్రీనివాస్, ఆత్మకూరు మణికంఠ, చిన్ని సంతోష్, నీలా రఘునందన్, దాస్, నాగరాజు, రవిశంకర్, నాసర్, రమణారెడ్డి, చంద్రకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో నెం:

## మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అడిషనల్ డిఆర్డిఓ, మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, సూపరిండెంట్ జే.వినోద్ రెడ్డి, ఏపీఓ లింగంపల్లి నరసయ్య, టైపిస్ట్ మెరుగు సుదర్శన్, ఉపాధి హామీ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మహిళలు ఎంగిలిపువ్వు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు నిలువుదట్టంగా నిలిచే బతుకమ్మ పండుగను, రంగురంగుల పూలు తెచ్చి బతుకమ్మగా పేర్చి ఆటపాటలతో వైభవంగా జరుపుకున్నారు.






## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నాగారం 02 ప్రభాతవార్త



మండల పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రఘువీర్‌రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అహింస వాది అని కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోని అహింస మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఐలయ్య, ఏఎస్ఐ వెంకట్‌రాములు, స్టేషన్ రైటర్ శేఖర్, కానిస్టేబుల్స్ ఎల్లయ్య, నారాయణరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

నాగారం 02 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బుధవారం సంబరంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు పసుపు కొమ్ములతో గౌరమ్మను చేసి భక్తి శ్రద్ధలతో నేటి నుండి తొమ్మిది రోజుల పూజలు నిర్వహిస్తారు. రంగురంగు పూలతో బతుకమ్మను పేర్చి పాటలతో బతుకమ్మను సాగనంపారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి

రామన్నపేట, అక్టోబరు2 ప్రభాతవార్త

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోని చెరువుకు అనుసందానంగా ఉన్న కుమ్మరికుంటలో గోపగోని భారతమ్మ(70) చేతులు కడుక్కోవడానికి వెళ్ళి ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందింది ఈ విశయంపై ఆమె కూతురు బత్తిని కలమ్మ గ్రామస్తులకు సమాచారం అందించి తన తల్లి మృత

## అనాథ పిల్లలకు ఆపన్నహస్తం అందించిన చైతన్యస్కూల్

రామన్నపేట, అక్టోబరు2 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో 2008 నుండి 2009 వరకు చదుకున్న పూర్వ విద్యార్థుల సౌజన్యంతో నల్లగొండలోని పానగల్‌లో ఉన్న చారుమతి చిల్డ్‌కేర్‌లోని అనాథ పిల్లలకు బుదవారం దసరా పండుగకు గాను గాంధీ జయంతి, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని నూతన దుస్తులు, భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర వెంకటేష్ మాట్లాడుతూ ఇలాంటి సమాజసేవా కార్యక్రమాలను మునుముందు తమ మిత్రుల సహకారంతో ఇంకా విస్తృతం చేస్తామని సహకరించిన మిత్రబృందానికి ఆయన దన్యవాదాలు తెలిపారు. ట్రస్ట్ ఇంచార్జ్ నాగసేనారెడ్డి, విద్యార్థులు రాంరెడ్డి, శ్రీను, రాజేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

రామన్నపేట, అక్టోబరు2 ప్రభాతవార్త

మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో బుదవారం మహాత్మాగాంధీ 155వ జయంతిని అధికారులు ఘనంగా నిర్వహించారు. జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.వో యాకూబ్‌నాయక్ మాట్లాడుతూ మహాత్ముడు దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఎ.పి.వో వెంకన్న, ఎం.పి.వో రాంప్రసాద్ పాల్గొన్నారు. అలాగే ఉత్తటూరులో మహాత్మాగాంధీ విగ్రహానికి చిట్యాలకు చెందిన సాయికృష్ణ షాపింగ్‌మాల్ యజమాని శివకోటి యాదగిరి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి బాలమల్లయ్య, కోళ్ళ స్వామిచ్చ భిక్షం, వీరనేని నర్సింహారావు, జంగిలి మల్లేశం పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మద్దిరాల, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా మద్దిరాల ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి బుధవారం నాడు మండల పరిధిలోని పోలుమాళ్ల గ్రామంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ దేశం కోసం చేసిన సేవలు స్వాతంత్రం కోసం పోరాడిన తీరును గుర్తు చేసుకున్నారు. దేశానికి అహింస సత్యగ్రహాన్ని ప్రభోదించిన మహాత్ముడు అని కొనియాడారు. శాంతి మాత్రమే హక్కుల సాధనకు పోరాట మార్గమని నిరూపించిన ఘనుడు మహాత్మా గాంధీజీ అని కీర్తించారు. అలాగే మద్దిరాల మండలంలోని చందుపట్ల గ్రామంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వంగూరి రమేష్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను జరిపి అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంట మహేష్, అంగన్‌వాడీ టీచర్స్, గ్రామస్తులు దువ్వా ప్రదీప్, బోనగిరి వెంకటయ్య, బోడగం ప్రదీప్, పచ్చిపాల పిచ్చయ్య పాల్గొన్నారు.

## ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

మద్దిరాల, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను బుధవారం నాడు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మహిళలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ చిహ్నం ప్రకృతితో మమేకమైన పండుగగా భావించి జానపద పాటలతో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆడుతూ పాడుతూ చేసుకునే గొప్ప పండుగగా రంగురంగు పూలతో ప్రతి గ్రామంలో ప్రకృతి రమణీయత కొట్టొచ్చినట్లు జరుపుకునే పండుగ ఈ బతుకమ్మ పండుగకు ఒక్కరోజు ముందుగానే పూలను సేకరించి మహిళలు చక్కగా ముస్తాబు అయి తంగేడు పూలు, గునుగు, సీత జడలు, మందార, కమలం వంటి వివిధ రకాల పూలలతో బతుకమ్మను పేర్చి తెలంగాణ సంప్రదాయం ప్రకారం అన్ని బతుకమ్మలను ఒక్కదగ్గరికి చేర్చి పెద్దలు చిన్న పిల్లలు పాటలు పాడుతూ కోలాటాలతో ఎంగిలి బతుకమ్మను చెరువులో వదిలిపెట్టి వచ్చారు.

## మహాత్ముడి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు

**కట్టంగూర్, అక్టోబర్ 2, ప్రభాతవార్త** మహాత్మాగాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశంలోని ప్రతి యువత ముందుకు నడవాలని కట్టంగూర్ ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు పేర్కొన్నారు. మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ చింతమల్ల చలపతి, ఎంఈఓ అంబటి అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎం.సులోచన, జూనియర్ అసిస్టెంట్ యన్.శివశంకర్, టైపిస్టు వాణి, కంప్యూటర్ ఆపరేటర్లు గోవింద్, లక్ష్మణ్, శేఖర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**గ్రామపంచాయతీలో...** మండలకేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీలో బుధవారం మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు యర్కల సత్తయ్య, చెనగోని శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ జర్నలిస్టు పోగుల నగేష్‌గౌడ్, పోగుల అంజయ్య, పంచాయతీ బిల్ కలెక్టర్లు చిత్తలూరి జానకిరాములు, ఎం.రాధిక, కాపుగంటి శ్రీను, యర్కల సత్తయ్య, రెడ్డిపల్లి సైదమ్మ, నర్సింగ్ శ్రీను, యలగందుల బాలచందర్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ పొడిచేటి నిర్మల పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు

కొండమల్లేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి పట్టణంలో బుధవారం అంబేద్కర్ చేరస్తాలో ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ప్రపంచ అహింస దినోత్సవం సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రజలందరికి గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రజలందరికి గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ ఎన్నో త్యాగాలు చేశారని గాంధీజీ జీవితం ఎంత మందికి స్ఫూర్తిదాయకం అన్నారు. రఘుపతి రాఘవ రాజారాం పతీత పావన సీతారాం ఈశ్వర అల్లాహ్ తేరోనాం సబ్‌కో సమ్మతిదే భగవాన్ గాంధీజీ సిద్ధాంతం అన్నారు. సత్యం, శాంతి, సహనం, అహింస, స్వచ్ఛత లాంటి ఆశయాల కోసం పనిచేయడమే మనం మహాత్మా గాంధీజీకి అసలైన నివాళి అన్నారు. మహాత్మాగాంధీ స్వాతంత్ర్యం కోసం సత్యగ్రహం, ఖిలాపత్ ఉద్యమం, ఉప్పుసత్యగ్రహం, దండి మార్చ్ వంటి అనేక ముఖ్యమైన ఉద్యమాలకు నాయకత్వం వహించారని ఆయన ఎల్లప్పుడు తన ఉద్యమానికి అహింస మార్గాన్నే ఎన్నుకున్నారని హిందూ, ముస్లిం ఐక్యతను పెంపొందించడానికి నిరంతరం కృషి చేశారన్నారు. కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో గాంధీజీ నూతన విగ్రహా ఆవిష్కరణకు అన్ని పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు ఊరె జనార్ధన్, మండల ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్, మండల కోశాధికారి ముచ్చర్ల కరుణాకర్, నీలా లక్ష్మయ్య, అంకిశెట్టి శేఖర్, రాచమల్ల నరసింహ, సోమా జగన్, గౌరు వెంకటేశ్వర్లు, చందా ధనంజయ , గుమ్మడవెల్లి జనార్ధన్, బూరుగు హరిప్రసాద్, చెట్లపల్లి శ్రీనివాస్, నీలా విజయ్, యువజన సంఘం అధ్యక్షుడు బూరుగు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కామిశెట్టి హరీష్, కోశాధికారి సముద్రాల మహేష్, కండె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్, అక్టోబర్ 2 ప్రభాతవార్త



పల్లెల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుతావ్యలు ఎంతగానో కృషి చేస్తున్నాయని ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాప్రకాశ్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీలో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధిహామీ ద్వారా ఎన్నో రకాలైన పనులను చేసుకోవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్, బిల్‌కలెక్టర్లు చిత్తలూరి జానకిరాములు, ఎం.రాధిక, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ పొడిచేటి నిర్మల, పంచాయతీ సిబ్బంది కాపుగంటి శ్రీను, యర్కల సత్తయ్య, రెడ్డిపల్లి సైదమ్మ, నర్సింగ్ శ్రీను,యలగందుల బాలచందర్, విశ్రాంత టీచర్ యర్కల సత్తయ్య, చెనగోని శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ జర్నలిస్టు పోగుల నగేష్‌గౌడ్, పోగుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త



భారతదేశ అభ్యున్నతికి అభివృద్ధికి పల్లెటూళ్ళే పట్టుకొమ్మలని మహాత్మాగాంధి ఇచ్చిన నినాదాన్ని అమలు చేస్తే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని , పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందేలా చేయడమే ఆయన ఆశయ సాధనకు కృషి అని ఎంచార్జ్ ఎంపిడిఓ సుధాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మహాత్మాగాంధి జయంతి సందర్భంగా ఆయన చిప్రటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో దూదిమెట్ల వెంకన్న, ఇడుకుళ్ళ సంపత్, సత్యనారాయణ, ఎస్.కె.సమ్మద్, గోపాల్, కార్యాలయ సిబ్బంది,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు

కట్టంగూర్, అక్టోబర్ 2,ప్రభాతవార్త

ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చారు. ఈ సందర్భంగా పట్టణంలో బతుకమ్మలను ఒకచోట పేర్చి మహిళలు ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరము బతుకమ్మలను చెరువులు, కుంటలలో వదిలి పోయిరా బతుకమ్మ అంటూ పాడారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మాగాంధి జయంతి ఉత్సవాలను మండలమంతటా ఘనంగా నిర్వహించారు. మండల ప్రజలు ఆయనకు ఘనమైన నివాళులు అర్పించి దేవ స్వాతంత్ర్యోద్యమంలో ఆయన సేవలను కొనియాడారు. మండలం కేంద్రంలోని లైబ్రరి ఆవరణలో ఉన్న జాతి పిత విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్ట అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల నాయకులు, మాజి ప్రజాప్రతినిధులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి జోహార్లు పలికారు .కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సుట్లు సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, వడ్డెగోని నర్సింహ్మా, ఇడుకుళ్ళ భిక్షమయ్య,దూదిమెట్ల స్రవంతి వెంకన్న, నాగరాజు, పుల్లెంల శ్రీను, ఐతరాజు వెంకన్న, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అహింసా మార్గంలో దేశ పౌరులను ఏకం చేసిన స్ఫూర్తిదాత

నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త

అహింసా మార్గంలో దేశ పౌరులను ఏకం చేసి స్వాతంత్ర్య సాధనలో స్ఫూర్తిదాయకమైన పాత్రను మహాత్మాగాంధి పోషించారని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి అన్నారు. బుధవారం జాతిపిత జయంతి సందర్భంగా యునివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్కిఇ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్ముని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఆయన చూపిన అహింసాయుత పోరుబాట అనుసరణీమని అన్నారు. కార్యక్రమంలో మిర్యాల రమేష్, దోమల రమేష్, ఒగ్గు సైదులు, మురళి, శ్రీనివాస్ రెడ్డి, హరికిషన్, నరసింహ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఓటర్లు 5,20,441

### -తుది ఓటరు జాబితా విడుదల

### -జిల్లాలో మహిళా ఓటర్లే అధికం

*భువనగిరి ప్రభాతవార్త:*

జిల్లా పంచాయతీ ఓటర్లలెక్క ఎట్టకేలకు తేలింది. 5,20,441 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం తుది జాబితాను ప్రచురించింది. ఇందులో పురుషులు 2,59,233 మంది మహిళలు, 2,61,205 మంది ఉన్నారు. ఇతరులు ముగ్గురు వ్యక్తులు మాత్రమే ఉన్నారు. మండలాల వారీగా చూస్తే అత్యధికంగా వలిగొండ మండలంలో 51,242 మంది ఓటర్లు, అత్యల్పంగా మోత్కూర్ మండలంలో 12,849 మంది ఓటర్లు ఉన్నారు. మండలాల వారీగా ఓటర్ల వివరాలు ఇలా.. ఉన్నాయి. ఈ తుది జాబితాతోనే త్వరలో జిల్లాలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్నాయి. పదవీకాలంలో ముగియడంతో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మరో 7 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. 17 ఎంపీపీ, 17 జెడ్పిటీసీ స్థానాలు, 177 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో గ్రామపంచాయతీల పదవీకాలం, జూలైలో జిల్లా, మండల పరిషత్‌ల పదవీకాలం ముగిసింది. వీటికి ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఒక్కో ప్రక్రియను అధికారులు పూర్తి చేస్తున్నారు. ఇందులో భాగంగా 2024 అసెంబ్లీ ఎన్నికల నాటి ఓటరు జాబితా ఆధారంగా ముసాయిదా జాబితాను ఈనెల 13న రూపొందించారు. అభ్యంతరాలు స్వీకరించి.. ముసాయిదా జాబితా తయారీ సమయంలో మరణించిన వారి పేర్లతో పాటు అడ్రస్ మార్పు, ఫోటో, ఒకే కుటుంబం ఒకే పోలింగ్ సెంటర్లకు వచ్చేలా చూశారు. ఈ జాబితాపై ఈనెల 21వరకు అభ్యంతరాలు స్వీకరించి, జిల్లా, మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశా నిర్వహించారు. అనంతరం ఈనెల 28వ తేదీన తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. అడ్డగూడూరు మండలంలో మొత్తం ఓటర్లు 22,652 మంది ఓటర్లు ఉండగా అందులో 11068 మంది పురుషులు, 11084 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారు. ఆలేరు మండలంలో 20961 మంది ఓటర్లు ఉండగా అందులో 10259 పురుషులు, 10701 మంది స్త్రీలు, ఇతరులు ఒకరు, ఆత్మకూర్ మండలంలో 24,970 మంది ఓటర్లు ఉండగా అందులో 12,629 మంది పురుషులు, 12341?మంది స్త్రీలు, భువనగిరి మండలంలో 38,918 మంది ఓటర్లు ఉండగా అందులో 19229 మంది పురుషులు, 19689 మంది స్త్రీలు ఉన్నారు. బీబీనగర్ మండలంలో 41926 మంది ఓటర్లు ఉండగా 20,813 మంది పురుషులు, 21,113 మంది మహిళలు ఉన్నారు. అలాగే బొమ్మలరామరం మండలంలో 28,897 మంది ఓటర్లు ఉండగా అందులో 14,357 మంది పురుషులు, 14,539 మంది స్త్రీలు, ఇతరులు ఒకరున్నారు.?భూదన్ పోచంపల్లి మండలంలో 27,815 మంది ఓటర్లు ఉండగా అందులో 13,921 మంది పురుషులు, 13894 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారు. చౌటుప్పల్ మండలంలో 37,579 మంది ఓటర్లు ఉండగా అందులో 18,656 మంది పురుషులు, 18922 మంఇ స్త్రీలు, ఇతరులు ఒకరు చొప్పున ఉన్నారు. గుండాల మండలంలో 25,495 మంది ఓటర్లు ఉండగా అందులో 12,912 మంది పురుషులు, 12,583 మంది స్త్రీలు ఓటర్లు ఉన్నారు. మోటకొండూరు మండలంలో 20,582 మంది ఓటర్లు ఉండగా అందులో 10274 మంది పురుషులు, 10,308 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారు. మోత్కూర్ మండలంలో కేవలం 12,849 ఓటర్లు ఉండగా అందులో ?6354 మంది పురుషులు, 6495 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారు. నారాయణపురం మండలంలో 39,359 మంది ఓటర్లు ఉండగా అందులో 19782 మంది పురుషులు, 19577 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారు. రాజాపేట మండలంలో 29499 మంది ఓటర్లు అండగా అందులో 14,637 మంది పురుషులు, 14862 మంది స్త్రీలు ఓటర్లు ఉన్నారు. రామన్నపేట మండలంలో 44617 మంది ఓటర్లు ఉండగా అందులో 22,401 మంది పురుషులు, 22,216 మంది స్త్రీలు ఓటర్లు ఉన్నారు. తుర్కపల్లి మండలంలో 26,419 మంది ఓటర్లు ఉండగా అందులో 13,108 మంది పురుషులు, 13311 మంది స్త్రీలు ఓటర్లు ఉన్నారు. వలిగొండ మండలంలో 51242 మంది ఓటర్లు ఉండగా అందులో 25,515 మంది పురుషులు, 25727 మంది స్త్రీ ఓటర్లు ఉన్నారు. యాదగిరిగుట్ట మండలంలో 26,661 మంది ఓటర్లు ఉండగా అందులో 13218 మంది పురుషులు, 13443 మంది స్త్రీ ఓటర్ల చొప్పున నమోదు అయినట్లు జిల్లా అధికారులు విడుదల చేసిన ఓట్ల జాబితాల గుణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు..వాడవాడలా సంబరాలు

### -తెలంగాణ మహిళల అత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ, అక్టోబర్ 2 ప్రభాతవార్త*

పెత్తర అమావాస్యను పురస్కరించుకొని ఎంగిలి పూల బతుకమ్మ ఉత్సవాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోనిప్రభుత్వ కళాశాల మైదానంతో పాటు ఎన్ఎస్‌పి క్యాంపులో మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు తెచ్చి సామూహిక వేడుకలు జరుపుకున్నారు.అదే విధంగా పట్టణంలోని సీతారాంపురంలోని లలితటాకీస్, వాసవీకాలనీ కూర్చున్న



గాంధీ విగ్రహం వద్ద, ఇందిరమ్మకాలనీ, హౌసింగ్‌బోర్డు, ఈదులగూడెం, గాయత్రినగర్‌తో పాటు వాడవాడలా మహిళలు రంగురంగుల పూలతో బతు కమ్మలు పేర్చి సంప్రదాయం గీతాలు పాడుతూ నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ మహిళల అత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు బతుకమ్మ ప్రాముఖ్యతను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, శ్యామల, ఇందిరా, సరిత తదిత ˘రులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామ ంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో బహుజన బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్‌యూత్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ముస్తాబౌతున్న దుర్గామాత శరన్నవరాత్రోత్సవ మండపాలు

*బీబీనగర్, అక్టోబర్ 2 పభాతవార్త*

దసరా ఉత్సవాల సందర భంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు మండపాలను ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అందంగా తీర్చిదిద్దారు. నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంతో పాటు కొండమడుగు, రాఘవాపురం, రాయరావుపేట, వెంకిర్యాల, ముగ్దుంపల్లి, గూడూరు తదితర గ్రామాల్లో ఆయా ఉత్సవాలు జరిపేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. గురువారం నుంచి 13వ తేదీ ఆదివారం వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఉత్సవాల ప్రారంభం గురువారం బాలా త్రిపురసుందరీ దేవిగా, శుక్రవారం గాయత్రిదేవీగా, ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, సోమవారం శ్రీ మహా దండి దేవి, మంగళవారం శ్రీ మహాలక్ష్మీదేవిగా, బుధవారం సరస్వతి దేవీగా, గురువారం శ్రీ దుర్గాదేవిగా, శుక్రవారం శ్రీ మహిషాసురమర్ధిని దేవీగా, ఈ నెల 12న విజయదశమి సందర భంగా శ్రీ రాజ రాజేశ్వరీ దేవిలా వివిధ రూపాల్లో భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. అనంతరం 13వ తేదీ ఆదివారం అమ్మవారి నిమజ్జన కార్యరకమాలను నిర్వహించనున్నట్లు ఆయా ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర భంగా కుంకుమార్చన, ప్రత్యేక అభిషేకాలు, అన్నదానాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.



## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కనకదుర్గ దేవాలయం

### - నేటి నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు

### - ఉత్సవాలకు భారీగా తరలి రానున్న భక్తులు

### - ఆలయ ప్రాంగణంలో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

*మఠంపల్లి అక్టోబర్ 2 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన కనకదుర్గ ఆలయంలో దేవీ శరన న్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానునా న్నయి. తొమి మ్మది రోజులపాటు జరగనున్న ఉత్సవాలకు రానున్న భక్తులకు ఎటువంటి ఆటకం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఉత్సవ కమిటి సభ్యులు. ఆలయ ప్రాంగణంలో బుధవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోని మహిళలు బతుకమ్మతో ఆలయానికి చేరుకొని బతుకమ మ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఉద యం అమ్మవారు శ్రీబాల త్రిపుం ˘సుందరీదేవిగా దర్శనం ఇవ్వనున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి భక్తులు వందలాదిగా తరలి రాను న్నారు. ఉదయం 5.30 గం.లకు సుప్రభాతసేవ, శ్రీలలితా సహ స్రనామ పారాయణం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహారాధన, కలశ స్థాపన, అఖం డ జ్యోతి, అమ్మవారికి షోడోపచారపూజ, పంచామృతాలతోఅభిషేకం. కుంకుమ పూజ, నీరాజన మంత్రపుష్పాలు తదితర కార్యక్రమాలతో నవరా త్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆలయ అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కమిటి సభ్ యులు ఆ లయ ప్రాంగణాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో కన్నుల పండువగా అలంకరించారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన అమ్మవారి ప్రతిరూపం చూపరులను ఆకట్టుకుంటుంది. ప్రతిరోజు కుంకుమ పూజా కార్యక్రమాలు



నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు సోమయాజుల సూర ్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కనకదుర్గ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలను కన్నులపండువగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, అమ మ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారన్నారు. 7వరోజు అమ్మవారు సరస్వతిదేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున న్న సందర్భంగా ఆలయ ప్రా ంగణంలో 5 సంవత్సరాల్లోపు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్న సందర్భంగా పెద్ద సంఖ్యలో అక్షరాభ్యాస కార్యక్రమంలో చిన్నారులు పాల్గొ ంటారన్నారు. 10వ రోజు దసరా పండుగ పర్వదినం రోజు 6 గం .లకు శమీపూజ. ఆలయ ప్రాంగణంలో బాణసంచా కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. 9 రోజులపాటు అమ్మవారు వివిధ రూపాల్లో భక్ ్తలకు దర్శనం ఇవ్వనున్న సందర్భంగా వచ్చే భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు.



# ఘనంగా గాంధీ జయంతి ఉత్సవాలు

**చిట్యాల, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** గాంధీ జయంతిని చిట్యాల మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యక్రమంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అహింస మార్గాన ఎన్నో పోరాటాలు చేసి భారతదేశపు స్వాతంత్రం సాధించడంలో గాంధీజి ప్రముఖ పాత్ర వహించారని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పాటిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మున్సిపల్ శానిటేషన్ విభాగం చంద్రకార్మికులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ టి. వీరేందర్, వైస్ చైర్మన్ లింగస్వామి, కౌన్సిలర్లు, రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి, రుద్రవరం యాదయ్య, శికూర్, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిట్ట చంద్రకాంత్ తదితరులున్నారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఎంపిడివో కార్యాలయంలో......** జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎంపిడివో ఎస్వీ విజయలక్ష్మి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యం కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

**బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..........** మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆగు అశోక్, జిట్ట శేఖర్, ఉప్పలపల్లి నగేష్, మాసంపల్లి వెంకన్న, ఉదయ్, శ్రీను తదితరులున్నారు.

## మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం మహాత్ముడికి ఇచ్చే ఘనమైన నివాళి అని బిఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని, అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత గాంధీ మహాత్ముడేనన్నారు. సామాజిక రుగ్మతలు లేకుండా దేశం అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేసిన మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నేటి తరం యువత నడవాలన్నారు. సత్యం, అహింసా, ధర్మం మార్గాలలో నడిచిన బాపూజీ కుల, మతవర్గ విభేదాలు లేని అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కనటమే కాకుండా అందుకు కృషి చేస్తూ అమరులయ్యారన్నారు. సామజిక మార్పుకోసం ఆయన అహర్నిషలు శ్రమించారని గాంధీచూపిన బాటలో నడవటానికి ప్రతి ఒక్కరు శాయశక్తుల కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణి చేసిన

...గాంధీజీ ఫౌండేషన్

**చండూరు,2అక్టోబర్,ప్రభాతవార్త:** రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 20మంది నిరుపేదలకు ఒకొక్కరికి వెయ్యి రూపాయల విలువగల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం బుధవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలయందు 10వ నెల సరుకులను పంపిణీ చేశారు.గాంధీజయంతిని పురస్కరించుకుని గాంధీజీ విద్యాసంస్థల్లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి అరుణలు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా నిత్యావసర సరకుల పంపిణీతోపాటు మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించి సమాజంలో



ఆదర్శవంతంగా జీవిస్తామని తెలిపారు.ఏ ఆసరాలేని నిరుపేదలను ఆదుకోవడమే ఫౌండేషన్ ఆశయమని అన్నారు.తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు ఉచిత విద్య,పదే విద్యార్థులకు స్కూల్ ఫీజులో రాయితీని కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం సరిగా లేనివారికి మెడిసిన్ కొరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, గణేష్, బోడ విజయ్, గోపి,తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు ఆపన్నహస్తం అందించిన చైతన్యస్కూల్

**రామన్నపేట, అక్టోబరు2 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో 2008నుండి 2009 వరకు చదుకున్న పూర్వ విద్యార్దుల సౌజన్యంతో నల్లగొండలోని పానగల్‌లో ఉన్న చారుమతి చిల్డ్‌కేర్‌లోని అనాధ పిల్లలకు బుదవారం దసరా పండుగకు గాను




గాంధీ జయంతి, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని నూతన దుస్తులు, భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర వెంకటేష్ మాట్లాడుతూ ఇలాంటి సమాజసేవా కార్యక్రమాలను మునుముందు తమ మిత్రుల సహకారంతో ఇంకా విస్తృతం చేస్తామని సహకరించిన మిత్రబృందానికి ఆయన దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇంచార్జ్ నాగసేనారెడ్డి, విద్యార్దులు రాంరెడ్డి, శ్రీను, రాజేష్‌లు పాల్గొన్నారు.

## గాంధీజీ జయంతి సందర్భంగా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో నివాళి

**దేవరకొండ, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో శాంతియుతంగా అనేక ఉద్యమాలు నిర్వహించి దేశ స్వాతంత్రం తేవడంలో క్రియా శీలకంగా వ్యవహరించిన మహోన్నత వ్యక్తి గాంధీజి అని ఎన్ఎస యుఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి నాయకత్వంలో బుధవారం పట్టణంలో గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సమాజ హితమే అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి అంటూ శ్రీకాంత్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మునగాల శివ, భూతం అజయ్, విజేయుడు, వాల్‌సింగ్, ఎలుక జలంధర్, సయ్యద్ మోహిన్, కుంభం మధు, రామావత్ వంశీ, రమేష్, నాగార్జున, రాహుల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



పూలను దేవతలా పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ప్రజలది.అటువంటి ఘనమైన సంస్కృతికి ప్రతిబింబం ఆడపడుచుల ఇష్టమైన పండుగ తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలు బుధవారం ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమయ్యాయి.తీరొక్క పూలతో అందంగా బతుకమ్మను పేర్చి, గౌరమ్మను కొలువు చేసి బతుకమ్మ, గైరమ్మ అంటూ ఆటలాడి పాటలు పాడి అమ్మవారిని కొలుచుకున్నారు. మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో ఆర్యవైశ్యుల అధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.పట్టన ఆర్యవైశ్య మహిళలంతా ఒకే చోట బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు. ఆటపాటలతో అమ్మవారిని కొలిచారు.ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ అధ్యక్షుడు పాలువాయి భాస్కర్‌రావు, ఇడుకుళ్ళ భిక్షమయ్య మరియు స్థానిక ఆర్యవైశ్యులు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించనున్న నేపథ్యంలో అందరూ పాల్గొని పూజా కార ్యక్రమాలను విజయవంతం చేయాలని, అదే విధంగా తొమ్మిది రోజులు బతుమ్మ ఉత్సవాలలో మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా, చిన్నారులు రెట్టించిన ఉత్సాహంతో బతుకమ్మల చుట్టూ ఆడుతూ పాడుతూ ఉత్సాహంగా గడిపారు.

## రామలింగేశ్వరునికి లక్ష పుష్పార్చన

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**



ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాయలంలో అమావాస్య సందర్భంగా ప్రతేక పూజా కార ్యక్రమాలను ప్రతి నెల నిర్వహించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. బుధవారం మహాలయ అమావాస్య సందర్భంగా తెల్లవారు ఝామునుండే స్వామి వారికి విశేష పూజాది , అభిషేకార్చన కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం అర్చకత్వంలో ఘనంగా వేదమంత్రోచ్ఛరణల మధ్య లక్షపుష్పార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఆద్యంతం భక్తులు భక్తి పారవశ్యంలో స్వామి వారి పుష్పార్చనను తిలకించి పూజించి తమ మొక్కులను తీర్చుకున్నారు. మహాలయ అమావాస్య సందర్భంగా ఆలయ ఆవరణలో భారీ బతుకమ్మలను ఏర్పాటు చేసిన శివసత్తులు, భక్తులు భక్తి పారవశ్యంతో ఆటపాటలతో అటు స్వామిని, ఇటు అమ్మవారిని పూజించి పులకించి పోయారు.దసరా సెలవులు, మహాలయ అమావాస్య వంటి సందర్భాలు కలిసి రావడంతో చెర్వుగట్టు ప్రాంతమంతా భక్తులతో కిటకిట లాడింది. ఘాట ్ రోడ్డు నుండి గట్టుపైవరకు భక్తులు కిక్కిరిసి పోయారు. శివనామస్మరణతో వర్షాన్ని చలిని కూడా లెక్కచేయకుండా భక్తులు స్వామి అమ్మవార్లను పూజిస్తూ తమ మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో బతుకమ్మ వేడుకలు

**నడిగూడెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మహిళలు రంగురంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ఒకచోట ఏర్పాటు చేసి చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ ఘనంగా నిర్వహించారు. కోలాటాలు కూడా వేశారు. వీధులన్నీ బతుకమ్మలతో కళకళలాడాయి. ఎంగిలిపూవుతో బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. అనంతరం చెరువుల్లో, కాల్వలో నిమజ్జనం చేశారు.

## నివాళులర్పించిన మాజీ ఎంపీపీ

నడిగూడెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తం కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మృతి చెందడం పట్ల బుధవారం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు సంతాపం ప్రకటించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని పరామర్శించారు. ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి భగవంతుడు ఆదరణ ఉండాలని కోరారు.

## డీఎస్సీ ర్యాంకర్‌కు సన్మానం

నడిగూడెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:



డీఎస్సీ ఫలితాలు ప్రకటించగా మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కంది ముళ్ళ రవి సాంఘిక శాస్త్రం సబ్జెక్టులో జిల్లా స్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించారు. బుధవారం స్నేహితులు రవిని సన్మానించి అభినందించారు. గ్రామానికి ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## దేవీ నవరాత్రుల నిర్వహణకు ఏర్పాట్లు

నడిగూడెం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:

నేటి నుంచి దేవీ నవరాత్రులు నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. దుర్గామాత రోజుకు ఒక అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. మండలం ఓలని వివిధ గ్రామాలలో శరన్నవరాత్రుల వేడుకలు నిర్వహిం చేందుకు మండపాలను సిద్ధం చచేశారు. ఉత్సవ కిమటీ సభ్యులు దుర్గాదేవి విగ్రహాలను కూడా తెప్పించారు. నేడు మండపాలలో విగ్రహాలను ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలను ప్రారంభించి వేడుకలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. తొమ్మిది రోజులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టనున్నారు. దుర్గాదేవి తొమ్మిది అవతారాల్లో భక్తులకు దర్శనము ఇవ్వనుంది. ఆదిలక్ష్మి, సంతాన లక్ష్మి, గజలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, విజయలక్ష్మి, ఐశ్వర్యలక్ష్మి, వీరలక్ష్మి, మహాలక్ష్మి అవతారాల దర్శనం ఇస్తారు. నవరాత్రులలో పలువురు దంపతులు పీటలపై కూర్చోనున్నారు.

## ఆలయ భూములను కాపాడాలని వినతి

మునగాల ప్రభాతవార్త:

ఆక్రమణకు గురైన ఆలయ రూపములను కాపాడాలని మహాత్మా గాంధీ చిత్రపటానిక వినతిపత్రం ఇచ్చిన సంఘటన మండల పరిధిలోని నరసింహా పురం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు వెళ్తే శ్రీ కోదండరామస్వామి దేవాలయం పేరిట ఉన్న భూములను, స్వాధీన పరచుకొని వేలం ప్రక్రియ ద్వారా ఆదాయాన్ని సమకూర్చి, దేవాలయ అభివృద్ధికి సహకరించాలని గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్య నారాయణ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందించారు. ఇచ్చి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. తొలుత గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెరువుపల్లి లింగయ్య, కన్నెబోయిన విజయ్, వీరబోయిన వీరస్వామి, వీరబోయిన నాగరాజు, కిన్నెర శీను, తోకల వీరబాబు, వీరబోయిన గురవయ్య, మీసాల విజయ్, సుధీర్, పవన్, కిన్నెర కోటేష్, మిర్యాల వెంకట్, మొండితోక వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి



కోదాడ ప్రభాతవార్త:

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర కీలకమన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. సత్యం, అహింస, ధర్మం అనే మార్గంలోనే చివరివరకు నడిచారని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య,



మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బాల్ రెడ్డి, కౌన్సిలర్లు గుండపునేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**-బీఆర్ఎస్ ఆధ్వర్యంలో**

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, సీనియర్ నాయకులు పైడిమర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో బుధవారం గాంధీ పార్క్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేదర లలిత, గట్ల కోటేశ్వరరావు, కర్ల సుందర్ బాబు, సుంకర అభిదర్ నాయుడు, మజాహర్, వలిగంటి వెంకట్, అబ్బు బకర్, గొర్రె రాజేష్, నిసార్ తదితరులు పాల్గొన్నారు.

## చార్లెట్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మునగాల ప్రభాతవార్త:




చార్లెట్స్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయం అని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఇటీవల ఖమ్మం జిల్లా వరద బాధితులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, దుస్తులు, చీరలు పంపిణీ చేసి, నేడు విజయవాడ వరద బాధితులు 120 కుటుంబాలకు ఫౌండేసన్ తరపునా వంట పాత్రలు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేయడానికి వెళ్తున్న వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. చార్లెట్స్ ఫౌండేషన్ ద్వారా అనాధ పిల్లల ఆశ్రమాన్ని నడుపుతూ, కరోనా లాంటి విపత్తు పరిస్థితుల్లో ఎన్నో కుటుంబాలకు చేయూత అందించి, ఇటీవల ఖమ్మం బాధితులకు చేయూతను అందించి, నేడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ వరద బాధితులకు వంట పాత్రలు, దస్తులు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆశ్రమ నిర్వాహకులు జాటోత్ రాజుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్ రాజు, జాటోత్ వినోద్ నాయక్, జాటోత్ సురేష్ నాయక్, చందు, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో మహనీయుల జయంతి వేడుకలు

కోదాడ ప్రభాతవార్త:

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం గాంధీ జీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, గాంధీ జీ, లాల్ బహదూర్ శాస్త్రీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసు కోవాలన్నారు. నీతి నిజాయితీ నిబద్ధత పాటించిన నాడే ఉన్నత శిఖరాలను



పొందడానికి సమాజంలో మంచి గుర్తింపు పొందటానికి అవకాశం ఉంటుం దన్నారు. మహనీయుల జ్ఞాపకాలను ఒక పాఠంగా గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమానిటీస్ విభాగాధిపతి ఎన్.రమేష్, అధ్యాపకులు సూర్యశేఖర్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 4వ వార్డులో ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్ట్

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్ట్ సర్వే పట్టణ పరిధిలో గల 4వ వార్డులో చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ యాకూబ్‌పాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ కార్డు సర్వేలో బాగంగా పురపాలక, రెవిన్యూ సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి ఇంటి యజమాని, కుటుంబ సభ్యుల వివరాలు ఈనెల 3 నుండి 8 వరకు సర్వే చేసి నమోదు చేయడం జరుగుతుందన్నారు. కావున పురపాలక సంఘం పట్టణంలోని 4వ వార్డునందు గల గృహ యజమానులు సర్వే చేయడానికి వచ్చిన సిబ్బందికి కుటుంబ వివరాలు నమోదు చేయించుకొని సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు

**ప్రభాతవార్త- బాలసముద్రం:** తెలంగాణలో అతిపెద్ద పండుగ, పూలను పూజించే సాంస్కృతిక పండగ బతుకమ్మ పండుగ అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సతీమణి నీలిమరెడ్డి, కుమార్తె గోదారెడ్డి ఎంగిలిపూల బతుకమ్మ పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులు తీరొక్క పూలతో తెలంగాణ సాంస్కృతి సంప్ర దాయాలు ప్రతిభింబించేలా ఈ పండుగ జరుపుకోవడం చాలా సంతో షంగా ఉందని అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో ఊతన వెలుగులు నింపాలని కోరుకున్నారు. సనాతన ధర్మాన్ని పాటిస్తూ ఎన్నో వందల ఏళ్లుగా వస్తున్నసద్దుల బతుకమ్మ, దసరా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

